యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹: 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 9 సంచిక : 19
ఎడిటర్ : వై.కనకరాజు
2015 జులై 16-31 పేజీలు : 8

PUBLISHED FROM
**VISAKHAPATNAM**

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

మర్మగర్భ వివరణలు.. అనేక ప్రశ్నలకు.. సందేహాలకు
సమాధానాలు ఒకే చోట

క్రైస్తవనాడు
**సంచలనం!**
ఆర్టికల్స్‌లో..!

చదవండి! అనేకులతో పంచుకోండి!!
పేపరు మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్





ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★

**భూ**మిపై ఇప్పటివరకు జన్మించిన వారిలో యేసుక్రీస్తుకు వున్న స్థానం మరెవ్వరికీ లేదన్నది జగమెరిగిన సత్యం, మానవ జీవితాలలో కాలానికి వున్న ప్రాముఖ్యత మరిదేనికి లేదు. గడిచిన కాలాన్ని వెనక్కి తేలేము. రాబోయే కాలంలో ఏం జరుగుతుందో చెప్పలేము. అలా భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడేనని, మానవులెవరూ చెప్పజాలరని ఆస్తికుల (దేవుడున్నాడని నమ్మేవారు) నమ్మిక. కాలాన్ని లోబర్చుకుని శాసించేవాడు దేవుడేనని బైబిలు చదివిన వారెవరైనా సుళువుగా గ్రహించగలరు. అందుకు నిదర్శనంగా దేవుని కుమారునిగా లోకంలో క్రైస్తవులచే కీర్తించబడుతున్న యేసుక్రీస్తు జీవించు సమయంలో ఆయనే పలికినట్లు బైబిల్‌నందు

2



పరమాత్మను తెలుసుకొనేందుకు మార్గము వాక్యమే. ఆప్తులు చెప్పేదే వాక్యము. ఉన్నది ఉన్నట్లు చెప్పేవారే ఆప్తులు, అంటే పక్షపాతం లేకుండా చెప్పేవారే
- కందాడై రామానుజా చార్యులు
ప్రముఖ హైందవ పండితులు



యేసుక్రీస్తు సేవకు ఆటంకులు శరీర స్వస్థతలను కోరుకునేవారే!
-బ్రదర్ పి. సతీష్‌కుమార్,
హైద్రాబాద్.



రోగిని ప్రేమించలేని డాక్టరు కూడా రోగితో సమానం.
-చిరంజీవి
(శంకర్‌దాదా ఎం.బి.బి.యస్. చిత్రంలో)

ఆంధ్రప్రదేశ్ **N**ORTH **E**AST **W**EST **S**OUTH తెలంగాణ

## పుష్కరాల్లో 'జరిగిన విషాదాన్ని' క్రైస్తవులకు ఆపాదించొద్దు

రాజమండ్రి : **రా**జమండ్రి పుష్కరాల్లో జరిగింది మహావిషాదం. దాన్నెవరూ కాదనలేరు. దాన్ని కొందరు మత చాంధసవాదులు క్రైస్తవులకు ఆపాదింపజూస్తున్నారు. దానికి, మాజీ ఎంపి హర్షకుమార్ దీక్షకు లంకెపెట్టి మాట్లాడుతున్నారు. విశాఖలోనున్న ఓ స్వామి మతమార్పిడి చేస్తే తరిమేస్తామనీ స్టేట్‌మెంట్లు ఇస్తున్నట్లు వార్తలు వింటున్నాం. జరిగిన సంఘటనను మతబేధాలు పుట్టించేందుకైనా, అనవసర వివాదాలు రేగేందుకైనా వాడుకొనజూసేవారందరూ భంగపడక తప్పదని ఈ సంగతులు విన్న క్రైస్తవనాయకులు చెబుతున్నారు. పుష్కర సంధర్భాన నదుల్లో మునిగేవారిని ఆపాల్సిన ఖర్మ క్రైస్తవులకు ఎందుకుంటుందనీ వారు ప్రశ్నిస్తున్నారు. క్రైస్తవులెవరూ మతాన్ని మారమని చెప్పరు. **'మీ మనసులు మారి రూపాంతరము పొందుడి'** అని ప్రభువైన యేసుక్రీస్తు చెప్పిన దాన్ని పాటిస్తారు. నేటి దినాల్లో అత్యధికులు ఎవరి మనసుకు నచ్చిన వార్ని వారు పూజించుట చూడగలుగుతున్నాం. దాన్నెవరు ఆపగలరు? తాతలొకర్ని, తండ్రులొకర్ని, పిల్లలు మరొకర్ని పూజించే తరాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోను కోకొల్లలున్నారు. వారినెవరు ఆపగలరు.. మార్చగలరు. అలాగే మాబోటి వారనేకులు క్రీస్తుని ఆరాధిస్తుంటారు.. ఆయన ఆజ్ఞ చొప్పున ప్రకటిస్తుంటారు అని క్రైస్తవనాయకులు, పాస్టర్లు, విశ్వాసులు అంటున్నారు. అనవసరంగా మత గొడవలు జరిగేట్లు మాట్లాడుట ఎవరికీ తగదని వారు హితవు పలుకుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలూ అభివృద్ధిలో దూసుకెళ్లాల్సిన ఈ తరుణంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయుటమాని, అభివృద్ధికై కృషిచేసేట్లుండాలన్నది అందరూ గుర్తించాలి. దాన్ని ఆచరణలో చూపాలనీ వారు కోరుతున్నారు.. అందుకోసం దేవుని ప్రార్థిస్తున్నామని చెబుతున్నారు.

బిషప్ జాన్ పి.లాజరస్ ప్రసంగీకులుగా...

## విశాఖలో పీస్ మ్యూజిక్ మినిస్ట్రీస్ రెండవ వార్షికోత్సవం!

గురజాడ కళాక్షేత్రం, విశాఖ : **పీ**స్ మ్యూజిక్ మినిస్ట్రీస్ వారి రెండో వార్షికోత్సవాన్ని విశాఖలో గురజాడ కళాక్షేత్రంలో జరిపారు. రెండ్రోజుల ప్రసంగాలకు రాక్ చర్చ్ కాపరి రెవ.దీవెన కుమార్ (హైద్రాబాద్), రాక్ చర్చ్ బిషప్ జాన్ పి.లాజరస్ (రాజమండ్రి) ఆహ్వానించబడ్డారు. స్థానిక ఏర్పాట్లను మన్నా మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ. వి. పీటర్ (విశాఖ) ఆధ్వర్యంలో బ్రదర్ శాంతి వర్ధన్ చూసుకున్నారు. రెండో రోజున పాట లను పాడేందుకు డా.ఎ. ఆర్.స్టీవెన్‌సన్ ఆహ్వానించబడ్డారని తెలిసింది. ఆయన కొన్ని పాటలను పాడి వీక్షకులను ఆనందింపజేసారు. రెండోరోజు ప్రసంగాన్ని డా.జాన్ పి. లాజరస్ క్లుప్తంగానే చెప్పినా, క్రైస్తవంలో జరుగు తున్న అనేక వ్యతిరేక బోధల్ని అవి ఖండించేట్లున్నాయని అక్కడ అనేకులు భావించారు.



జాన్ పి.లాజరస్ (రాజమండ్రి)



రెవ.పి.పీటర్, బిషప్ జాన్ పి.లాజరస్ మరియు డా.ఎ.ఆర్.స్టీవెన్‌సన్ తదితరులు

## పుష్కరాల్లో 'పిండ ప్రధానం' చేసిన జగన్

**వైయస్సార్ సివి అధ్యక్షులు జగన్ రాజమండ్రిలో జరిగిన పుష్కరాల్లో 'పిండ ప్రధానం' చేయడాన్ని అనేకమంది క్రైస్తవులు తప్పుబడుతున్నారు. అలా చేయుట క్రైస్తవులకు తగదంటూ దానిపై తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో చర్చలు జరుగుతున్నట్లు వింటున్నాం. బైబిలు ప్రకారంగా దీనిపై ఓ వివరణ ఇవ్వాలన్న కొందరి కోరికపై 'క్రైస్తవనాడు' ప్రత్యేక సంచికలో అందుకు సంబంధించిన వివరణ ఇవ్వనున్నాం. చదవండి.. సత్యాసత్యాలేంటో తెలుసుకోండి. వీలున్నంత మందితో పంచుకోండి.**

రాష్ట్రాల అభివృద్ధి కొరకు పాలక ప్రతిపక్ష నాయకుల కోసం ప్రార్ధించాలని, అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరుతున్నాం.

అర్జెంట్ రిక్వైర్డ్

**లేడీ టీచర్స్ కావలెను**

విశాఖజిల్లా మజ్జివలస (తగరపువలస దగ్గర)లో ఉన్న ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో పనిచేయుటకు ఆసక్తిగల 'లేడీ టీచర్స్' కావలెను. తక్షణం సంప్రదించగలరు.

ఫోన్స్ : 08933-227533 / 227588

ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు నేర్చుకుని పాడాలన్న ఆసక్తిగల వారందరికీ ఆహ్వానం!

పురుషోత్తమ చౌధరి ట్రస్ట్ ఆధ్వర్యంలో..

**ఆంధ్ర క్రైస్తవ కీర్తనల సభ**

ప్రత్యేకత : ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కీర్తనలు పాడుట నేర్పుతారు..
మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు మీచే పాడిస్తారు.

తేదీ
29-07-2015

ఆసక్తిగలవారు సంప్రదించండి :
డా.జయకుమార్రావు : 9848190731
రెవ.కుమార్‌దాస్ : 9000188144

సమయం
ఉ.9 గం. నుంచి
సా.4 గం. వరకు

2 **క్రైస్తవనాడు** ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-31 జులై 2015



# లోకపాలకుడు

వ్రాయబడిన మాట....

**"కాలములను, సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. వాటిని తెలుసుకొనుట మీపనికాదు ★**

దేవుని స్వాధీనంలో వున్న కాలాలు, సమయాలు మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నించి భంగపడుట మనమనేక సార్లు చూస్తుంటాము. రేపేమి జరుగుతుందో మానవమాత్రులెవ్వరూ చెప్పజాలరు. అలా ఎవరైనా చెబితే వారి మాటలు నమ్మినవారు అమాయకులే! వారిని ఆ మాటలు ఆ పూటకు ఆనందింపచేయగలవేమోగాని తరువాత దినాల్లో వారి ఆనందం నీరుగారిపోవచ్చు.

కాలాన్ని లెక్కించుటకు శకపురుషునిగా యేసుక్రీస్తును నియమించిందెవరు? ఆలోచించాలి. ఆలోచిస్తే ఇది మన కన్నులకు ఆశ్చర్యం. పరలోకంలోనున్న దేవుడే తన కుమారుడైన యేసుక్రీస్తును నియమించి అందరిచే ఆమోదయోగ్యమైయేట్లు చేసారన్న మన నమ్మిక ఎంతో విశ్వసనీయమైందనుట అతిశయోక్తి కాదు. అందుకు మన తండ్రియైన దేవునికి స్తోత్రం. మానవులను తమ పాపాలనుండి విముక్తి చేసి మరణానాంతరం తన చెంతకు చేర్చుకొనుటకు వేసిన ప్రణాళికే ఇలలో ప్రభువైన యేసుక్రీస్తు జననం. తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును భూలోకానికి పంపి తన చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుకున్నట్లు బైబిలు చదివిన క్రైస్తవులందరికిని తెలుసు. దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా భూమిపై యేసుక్రీస్తు నెరవేర్చుటచే ఆయనకు మానవులందరిపై అధికారం ఇవ్వబడిందని తలంచవచ్చు. అందువలన క్రైస్తవులందరూ బైబిలు గ్రంథ ప్రాశస్త్యాన్ని అది తెలియని అనేకులకు తెలియజెప్పాలి. అందుకు యేసుక్రీస్తుని గూర్చిన సువార్త ప్రకటించుట తప్పనిసరి. అది ప్రభువైన యేసుక్రీస్తును నమ్మిన వారికి ఇచ్చిన ఆజ్ఞగా బైబిల్‌నందు చెప్పబడింది. యేసుక్రీస్తును నమ్మమని చెపుతున్న క్రైస్తవుల మాటలను కొన్ని చోట్ల అడ్డుకొంటున్నారంటే కారణం వారికి వాక్యావగాహన సక్రమంగా లేకపోవుటయే. బైబిల్‌ను ఓ క్రమంలో చదివి సక్రమంగా బోధిస్తే అడ్డుచెప్పే వారెవరు? ఆయన ఘనమైన మాటలు గల బైబిల్ గొప్పతనం చాటాలి. ఎదుటి వారిని కించపరిచి సువార్త చేయుట క్రైస్తవులకు తగదు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించమన్న క్రీస్తును క్రైస్తవులే గౌరవించకపోతే క్రీస్తునెరుగని వారెట్లు గౌరవిస్తారు? ఆలోచించండి!

ప్రపంచంలో ఎవరు పుట్టినా, చనిపోయినా, ఏదైనా సాధించినా, మరేదైనా చేస్తామని ప్రకటించినా ఒక తేదీ వ్రాయాలి. దేశాల మధ్య ఒడంబడికలు జరగాలన్నా తేదీ వాడాలి. ఏమి చేయాలన్నా 'క్రీస్తు శకం' పాటించాలి. లేకపోతే అంతా గలిబిలే. ఇది కాదనలేని నిజం. యేసుక్రీస్తు పుట్టకముందు గడిచిన సంవత్సరాలను బి.సి. అని లెక్కిస్తున్నాం. ఆయన పుట్టిన తరువాత నుండి ఎ.డి. అని లెక్కిస్తున్నాం, వ్రాస్తున్నాం. ఆయన పుట్టి నేటికి 2009 సంవత్సరాలు అయినట్లు చరిత్ర సాక్ష్యం. మనం అనుదినం వ్రాస్తున్న క్రీ.శ. 2009 మన కళ్లెదుట సాక్ష్య మిస్తుండగా క్రీస్తును ఎవరు కాదనగలరు. నాటి నుండి నేటి వరకు ఆయన స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం వర్ధిల్లుతునే వుంది. దానికి అంతం లేదు.ఆయన ప్రేమ సామ్రాజ్యం పెరిగేదే కాని తరిగేది కాదు. ఆయన ప్రేమతో లోకాన్ని జయించారు. అదే ప్రేమను మనకును పంచారు. అనేకులకు పంచమనే బాధ్యతను క్రైస్తవులమైన మనపై పెట్టారు. అది సక్రమంగా నిర్వర్తిస్తే మన బ్రతుకు కాలం ధన్యమైనట్లే. ప్రియులారా ఆయన ఎల్లవేళలా మనకు తోడై మనలో వుండి నడిపిస్తారు. ఆయన ఈ లోకాన్ని ప్రత్యక్షంగా బైబిలు ద్వారా, పరోక్షంగా సంవత్సరాల లెక్కల ద్వారా ప్రపంచాన్ని ప్రేమతో శాసిస్తున్నారు, పాలిస్తున్నారు. ఆయన రాజ్యం ఈ లోకమా? ఈ లోకాన్ని ఆయన కోరుకున్నారా? లేదు ప్రియులారా. ఆయన ఈ రాజ్యభోగాలను కోరలేదు. మానవుల పాప ప్రాయశ్చిత్తం తన రక్తం చిందించుటకు వచ్చిన దేవుని కుమారుడని ప్రతి వారు నమ్మేట్లు మనం ప్రకటించాలి. అందుకు అనుగుణమైన ఆచరణీయమైన జీవితం జీవించాలి. ఆ జీవితంలో అందరూ క్రీస్తును చూడగలగాలి. అప్పుడే మన జన్మకు ఒక అర్థం, పరమార్థం ఉంటుంది. ఆయన మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నవారమౌతాం. యేసుక్రీస్తు రాజ్యాలు స్థాపించుటకు, యుద్ధాలు చేయుటకు మత బేధాలు పుట్టించుటకు రాలేదని మనం ఘంటాపథంగా చెప్పాలి. అందుకు సంబంధించి బైబిల్లో యేసు పలికిన మాటగా వ్రాయబడిన లేఖనాన్ని చదవండి.

**"అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని సంచరింతురు. అతడు కలిసినపుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు" ★**

ఆయన బ్రతుకుకాలంలోనే మత మార్పిడులను వ్యతిరేకించారు. ఆయనను ప్రకటించే శిష్యులు కూడా మతాలు మారమని చెప్పరు. ఆయన తన ప్రేమతో మానవుల మనస్సులను జయించారు, జయిస్తూనే వుంటారు. ఇంత ఖండితంగా ఆయన ఆ రోజులలో బోధిస్తే ఆయన మత స్థాపకుడెట్లగును. ఆయనే కాదు ప్రపంచ ప్రసిద్ధి చెంది మానవునిచే పూజింప బడుతున్న వారెవరూ మతాలు స్థాపించలేదు. స్థాపించుటకు వచ్చినట్లు వారు చెప్పలేదని నమ్మొచ్చు. యేసుక్రీస్తు రాజ్యం ఎక్కడిదో ఆయన మాటలలోనే చూద్దాం.....

**"యేసు- నా రాజ్యం ఈ లోక సంబంధమైనది కాదు, నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను" ★**

ఆయన మానవులపై కనబరిచిన ప్రేమే ఆయన్ను గూర్చి లోకానికి ప్రకటించుటకు మమ్మల్ని పురిగొల్పుతోంది. ప్రేమతో ప్రపంచాన్ని జయించినట్లు మనకున్న ప్రత్యక్ష ఉదాహరణే 'యేసుక్రీస్తు'. ఆయన ఎటువంటి యుద్ధం చేయలేదు. యుద్ధాలు చేయకుండా ప్రపంచాధికృత అసాధ్యం అని ఎవరైనా అనుకుంటే వారికి ఇంకో ఉదాహరణే మహాత్మాగాంధీ జీవితం. గాంధీజీ కూడా ఎటువంటి రక్తపాతాలు సృష్టించే యుద్ధాలు చేయకుండానే మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చినవారిలో ప్రథములయ్యారు. అందుకే ఆయనను మన దేశం 'జాతిపిత'గా గుర్తించి గౌరవిస్తుంది. చరిత్రను శోధిస్తే మంచితనంతో అనేకుల జీవితాలను ప్రభావితం చేయువారు ఎందరో కన్పడతారు. వారిలో యేసే అగ్రగణ్యు డనుట అతిశయోక్తి కాదు సుమా!

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం.**

**-ఎడిటర్**

## టిప్స్

- **పచ్చిమిర్చి ఎక్కువగా ఉన్నప్పుడు.. బాగా ఎండబెట్టి పొడి చేయండి. ఈ పొడిని వంటకాల్లో వాడితే.. పదార్థాలు మంచి రుచిగా ఉంటాయి.**
- **ఫ్లాస్క్‌లో టీ మరకలు పోవాలంటే.. మూడువంతుల గోరువెచ్చని నీళ్లు, ఒకవంతు బేకింగ్‌సోడాలో ముంచిన స్పాంజ్‌ని ఒక మూలగా పెడితే సరి.**
- **స్వీట్‌కార్న్‌ని ఉడికించేటప్పుడు అర చెంచా పంచదార కూడా వేస్తే రుచి బాగుంటుంది.**
- **సుగంధద్రవ్యాలను వెలుతురు తగలకుండా చల్లగా ఉండే ప్రదేశాల్లో నిల్వ ఉంచితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి**
- **క్యాబేజీ వండేటప్పుడు అందులో చెంచా నిమ్మరసం కలిపితే కూర వాసన రాకుండా ఉంటుంది.**
- **వంట నూనె నిల్వ ఉంచిన డబ్బాలో రెండు లవంగాలు వేస్తే మంచి వాసన వస్తుంది.**

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ మనం నోటితో గాలి పీల్చుకోగలం. కాని గుర్రాలు అలా పీల్చుకోలేవు.



దోసకాయలో 90 శాతంపైగా నీరే.

❖ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీకి పాదరక్షలు తొడగాలన్న ఆలోచనేమైనా మీకొస్తే 879 నెంబరు సైజు చెప్పులు కొనాల్సి ఉంటుంది.



❖ జార్ఖండ్ అంటే 'అడవుల భూమి' అని అర్థం. అందుకే దాన్ని వనాంచల్ అని కూడా పిలుస్తారు.

❖ సాధారణ మానవుడి శరీరం 45 డెల్ (నొప్పికి ప్రమాణం)ల నొప్పిని మాత్రమే భరించగలదు. బిడ్డకు జన్మనిచ్చేటప్పుడు స్త్రీలు భరించే నొప్పి సుమారు 57 డెల్.

❖ వేలిముద్రల్లానే ఏ ఇద్దరి వ్యక్తుల పెదాల ముద్రలూ ఒకేలా ఉండవు.

❖ మొత్తం భూభాగంలో దక్షిణ అమెరికా ఖండం వాటా 3.5 శాతం.

❖ పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలోని యోరుబా తెగలో ప్రపంచంలోనే అత్యధికంగా సగటున వెయ్యిమందిలో 45 మంది కవలలు పుడతారట.

❖ రోమన్లు 'నీరు, సముద్ర దేవత'గా పూజించే నెప్ట్యూన్ చేతిలో త్రిశూలం ఉంటుంది.

❖ ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 కోట్లపైనే కంప్యూటర్లు ఉన్నాయని అంచనా.

❖ మనదేశంలో రోజూ సుమారు కోటిన్నరమంది సినిమా టిక్కెట్లకోసం క్యూలలో నిలబడతారని అంచనా.

❖ రోజూ తాగిస్తే పందులు కూడా మద్యానికి బానిసలవుతాయి.

❖ దోమలు గంటకు 1-1.5 మైళ్ల వేగంతో ఎగురుతాయి.



సుప్రసిద్ధ బాలీవుడ్ చిత్రం 'మొఘల్ ఎ ఆజం' చిత్రీకరణకు సుమారు తొమ్మిదేళ్లు పట్టిందట.



3

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

16-31 జులై 2015

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దైవాత్మ ఉంటే?!

మనలో ప్రతివారు దైవాత్మను గూర్చిన చర్చ వినుటైనా లేక పాల్గొన్న చర్చల్లో అనుభవమైనా కలిగుంటారు. రాష్ట్రంలో 'దైవాత్మ' అన్నది ఓ చర్చనీయాంశంగా మారింది. నీలో దైవాత్మ ఉందా? అంటూ ఒకర్నొకరు విమర్శించుటా చూడగలుగుతున్నాం. పరిశుద్ధాత్మ కార్యాలంటూ చౌకబారు చేష్టలు చేస్తున్నవారు ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువైపోతున్నారు. ఆ కార్యాలు ఇతరుల్లో అనేకరకాలుగా చర్చలకు దారితీస్తున్నాయి. వాటిపై విమర్శలూ ఎక్కువగానే ఉన్నాయి. ఎవరిష్టానుసారంగా వారు ప్రవర్తిస్తూ అదంతా పరిశుద్ధాత్మ కార్యాలేనంటూ ఊదరగొడుతున్న దొంగలూ ఉన్నారు. బైబిల్లో లేనివి, అనగా వ్రాయబడనవి చేసేస్తామంటూ తమ పబ్బం గడుపుకుంటున్నవారూ ఎక్కువగానే ఉన్నారు. అసలింతకూ అట్టివారికి పరిశుద్ధాత్మ లేక దైవాత్మ అంటే ఎంటో తెలుసా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధుడైన దేవుని ఆత్మే 'పరిశుద్ధాత్మ'. ఆ ఆత్మను కలిగున్నవారు తమ కుటుంబ సాక్ష్యాలను దేవుని మాటలనుబట్టి కాపాడుకొంటారు. తద్వారా క్రీస్తుకు శిష్యులుగా ఈ లోకాన మనగలుగుతారు.. గుర్తించబడతారు. ఇదీ తమ కుటుంబమని లోకానికి ఘనంగా ప్రకటించుకోగలుగుతారు. అట్టి సాక్ష్యం గలవారే దేవుని కుటుంబీకులు. తుదకు వారు దేవుని చేరతారు. చచ్చేముందు కూడా ఈ లోకాన జీవించాలన్న ఆశ చావక.. బ్రతికేందుకు ఎవర్నీ ప్రార్ధన చేయమని వేడుకోరు. అందుక్కారణం చావైతే లాభమని ఎరిగి దేవుని చెంతకెళ్లేందుకు బహు వేగిరపడతారు. తమ ఆత్మలను దేవునికి అప్పగించుకుంటారు. లోకాన జీవించేటప్పుడు ఇతరులను మోసాలు చేయరు. తామూ మోసగించబడరు. ఆస్తులకై వికృతాలోచనలు చేస్తూ వాటి కోసమే ప్రయాసపడరు, వెంపర్లాడరు. దేవుని కోసం అహర్నిశలు శ్రమిస్తారు. ఈ లోకాన అది కావాలి, ఇది కావాలి అన్న గొంతెమ్మ కోర్కెలు కోరరు. ఇతరులను అలా కోరమనీ బోధించరు. తప్పుని వెంటనే ఖండించుటకు వెరవరు. ఒప్పుని తాము చేసి చూపుతూ అనేకులకు మాదిరిగా ఉంటారు. క్రీస్తు కోసం ఆత్మల సంపాదనకై తమకున్న దాన్ని అది ఆస్తియైనా, సమయాన్నైనా పోగొట్టుకునేందుకు వెనకాడరు. దాన్నే మహద్భాగ్యంగా ఎంచుకొని దేవుని కోసం ఇష్టంగా కష్టపడతారు. తద్వారా దేవుని కృపకు పాత్రులై ఘనులుగా ఎంచబడతారు. ఇవి మచ్చుకు కొన్నే! ఇంకా ఎన్నో విధాలుగా దైవాత్మ ఉన్న వాళ్ల జీవితాలను గురించి బైబిల్లో దేవుడు వ్రాయించారు. ఇపుడాలోచించండి! దైవాత్మ ఉన్న వారెవరో... లేనివారెవరో! వారి బ్రతుకులే అందుకు సాక్ష్యమిస్తాయి గమనించండి.

**ఇది మునుపటిదే పాఠకుల కోరికపై మరలా ఇవ్వడమైనది**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి" ★

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



మనుష్యులను భూమి మీద దేవుడు చేసి, స్వాతంత్ర్యమిచ్చి వారు చేసిన కార్యాలను బట్టి దేవునికొచ్చే ఘనతను చూచి ఆనందించాలని దేవుడు కోరుకున్నారే గాని, వారి వల్ల వచ్చే చెడ్డ పేరును మాత్రం దేవుడు కోరుకోవడం లేదు. దేవుడే కాదు, భూమి మీద ఏ తండ్రీ తన కుమారుని వలన మంచిపేరే గాని చెడ్డపేరు వచ్చుట సహింపడు. దేవునికి సృష్టి ప్రారంభం నుండి మంచిపేరు కంటే చెడ్డపేరు వస్తూనే ఉంది. తుదకది దేవుడు సంతాపపడేందుకూ దారి తీసింది. ఇక మనుష్యులు మారరని దేవుడు మనుష్యులను చేసినందుకు హృదయములో నొచ్చుకొని భూమితోబాటు అప్పటి వరకు ఉన్న ప్రతీదాన్ని నాశనం చేయాలని అనుకున్నారు. **తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.** ★

అప్పటికాలంలో వారిని వెంటనే నాశనం చేయలేదు. నోవాహు అనే భక్తునికి ఓడ సిద్దపరచమని దాని పరిమాణం దానికి కావలసిన వస్తువులను కూడా చెప్పి రక్షణ సువార్త ప్రకటింపజేశారు. దేవుడు అక్కడ కూడా మనుష్యులమీద తనకున్న ప్రేమను బట్టి ఒకరైనా మారకపోతారాయని సువార్తను ప్రకటింపజేసారు. **దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవాహు దినములలో ఓడ సిద్దపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్ళి వారికి ప్రకటించెను.** ★

వారు మారుతారని దేవుడు ప్రకటింపజేస్తే వారు మారుటకు బదులు, హేళన చేయుట మొదలు పెట్టారు. కాని, దేవుడిచ్చిన గడువు (ఓడకట్టిన దినాలు) పూర్తి అయిపోయినా ఒక్కరు కూడా మారకపోవటంతో దేవుడు జలప్రలళయాన్ని భూమిపైకి రప్పించగా, భూమి మీద ఉన్న ప్రతి దానిని ఆ జలప్రళయం తుడిచివేసింది. ఎనిమిది మందే ఆ జలప్రళయంలో నుండి రక్షింపబడ్డారు. **ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి.** ★

ఆ ఎనిమిది మందీ నోవాహు కుటుంబీకులు. నోవాహు, ఆయనకు పుట్టిన ముగ్గురు కుమారులు (షేము, హాము, యాపెతు) ఆయన కోడళ్లు మరియు ఆయన భార్య. అంటే ఆ ఇంటి వారే తప్ప బయటివారెవరు మారలేదని అర్ధమవుచున్నది. అంత పెద్ద ఓడను ఆ కుటుంబం నిర్మించలేదని మనం గ్రహించగలం. ఎందుకంటే ఒక అంతస్తు ఇల్లు కట్టడానికే పది ఇరవై మంది అవసరపడతారు. మరి అంత పెద్ద ఓడ కట్టించిన నోవాహు ఇంకెంత మంది పనివారిని పెట్టి ఉంటాడు? ఒకసారి ఆలోచించండి! అంటే ఆయన దగ్గర పనిచేస్తున్న ఓడ కట్టిన వారు కూడా మారలేదు. దేవుడు అబ్రహాముతో సాదొమా – గొమొర్ర పట్టణాలను నాశనం చేస్తున్నానని చెప్పి, ఆ ఊరిలో కనీసం 10మంది నీతిమంతులు వున్నా, నాశనం చేయనన్నారు.

అలాగే దేవుడు నీనెవె పట్టణాన్ని నాశనం చేయబోతున్నానని ఆ ఊరి ప్రజలకు, రాజులకు చెప్పమని యోనాని పంపించారు. కాని, సాదొమా – గొమొర్ర పట్టణాలలో నీతిమంతులు దేవుడు చెప్పిన సంఖ్యకన్నా తక్కువగా ఉన్నట్లు మనం గ్రహించుకోవాలి. కాబట్టి ఆ ఊరిని దేవుడు నాశనం చేసారు. నీనెవె పట్టణంలో నీతిమంతులు లేకపోయినను, ఆ వార్త విని పశ్చాత్తాపం చెంది రాజుతో సహా గోనెపట్ట కట్టుకొని దేవునికి మొర్రపెట్టుకున్నారు కాబట్టే వారు రక్షింపబడ్డారు. అదేవిధంగా నోవాహు కాలంలో మనుషులు అలా చేసుంటే దేవుడు నాశనం చేయకపోవును. ఎందుకంటే మారితే ఇష్టపడే దేవుడాయన. నాశనం చేయాలని దేవుడు ఎప్పుడు కోరుకొనరు. ఎందుకంటే నాశనం చేస్తే తన పిల్లలు తనకు దూరమైపోతారు. నరకాగ్నికి చేరువవుతారు. అది ఆయనకు ఇష్టంలేనిది. అదే మారితే తన చెంతకు చేరుతారని దేవుని ఆశ. అందువలన ఆయన దీర్ఘశాంతంతో ఎదురుచూస్తున్నట్లు లేఖనాలు తెలియజేస్తున్నాయి. తన పోలికలో పుట్టిన పిల్లలు తిరిగి తన యొద్దకే చేరాలన్నది ఆయన ఆశ.

## టి వి బోధకుల్లారా..!

**విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్ధన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్ధన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా?**

– బ్రదర్ వైకెయార్ (మరింత విశ్లేషణ రాబోవు పేపర్లో)

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU, 18-441/5
Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili,
Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
A.P., INDIA. Call : 9346960601 / 9490266640

4

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

16-31 జులై 2015

# దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం

దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం అనగా అద్వితీయ సత్య దేవుని గూర్చిన అనుభవ జ్ఞానము. ఇట్టి దేవుని గూర్చిన జ్ఞానము మాత్రమే మానవ సమాజాన్ని సంపూర్ణముగా మార్చి వేయగలదు. ఇట్టి దేవునితో సహవాసము ఒక వ్యక్తి జీవితాన్ని రూపాంతరపర్చగలదు అనుట నిస్సందేహం.

<u>ఒక సామెత :</u> **'ఆరు నెలలు సహవాసము చేస్తే వారు వీరు అవుతారట'.** అట్లే ఒక వ్యక్తి దేవునితో సహవాసము కలిగి జీవించినట్లయితే దైవత్వాన్ని ఆపాదించుకొనగలడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు లేనివాడు దేవుడని; అలాంటి వ్యక్తియే పూర్ణ పురుషుడని గ్రహించుచున్నాము. పాపరహితుడైన దేవాది దేవునితో సరియైన సంబంధ బాంధవ్యములోనికి ఒక వ్యక్తి వచ్చినప్పుడు ఆ జీవితం ఎంతో ధన్యమవుతుంది. ఇట్టి దేవునితో అతి సన్నిహిత సంబంధ బాంధవ్యము మానవుని ఒక ఉన్నత స్థాయికి హెచ్చింపజేస్తుంది.

ఈనాడు సమాజాన్ని పాపము ఎంతగా నాశనము చేయుచున్నదో గ్రహించుచున్నాము. మానవుని అంతరంగములో దాగియున్న, పాప స్వభావము ఎంత శక్తివంతముగా పని చేయుచున్నదో మనము గమనించుచున్నాము. అరాచకము, అక్రమము మరియు అవినీతి మానవత్వపు విలువలను సర్వనాశనము చేయుచున్నవి. ఈ హేతువు చేత సమాజములో అశాంతి, అసమాధానము దినదినము ఊహకు అందని రీతిలో అధికమౌచున్నవి.

ఈనాడు మన సమాజములో నైతిక విలువలను గ్రహించలేని అంధత్వములో జీవించుచున్నది. ఒక వ్యక్తి జీవిత పరిస్థితులలో అలసి, నిరాశ, నిస్పృహలో కృంగిపోయి జీవితాన్ని అంతము చేసుకొనే విషాద పరిస్థితులు కోకొల్లలు. ఇట్టి దేవుని గూర్చిన అవగాహనలేని ఈ తరం ఎంతటి భయానక పరిస్థితులలో ఉన్నదో గ్రహించుచున్నాము. ఇట్టి దారుణ పరిస్థితులకు గల ఏకైక కారణము 'మానవ అంతరంగములో దాగి ఉన్న పాపమే'. పాపముచేసిన మానవుడు, దేవుడు నిర్దేశించిన (నిర్ణయించిన) మహిమను కోల్పోవుచున్నాడు. కావున దేవుని మహిమను కోల్పోవునట్లు చేయు ప్రతీదీ పాపమే.

1. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిపోయిన మానవత్వాన్ని పునరుద్ధరించి ఒక ఉన్నత స్థాయికి హెచ్చించుచున్నది. మానవునికి మంచి, చెడు, విచక్షణ జ్ఞానము ఉన్నప్పటికిని, మంచి చేయాలని ఆశ ఉన్నప్పటికిని చేయలేక, చేయరాని కీడును చేస్తూ సమాజాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.

యూదుడైన పౌలు ఆనాటి కాలములో ఒక మహా పండితుడు. దేవుని ధర్మశాస్త్రాన్ని ఎరిగినవాడు, బోధింప సామర్థ్యము కలిగినవాడు; ఆనాటి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానము కలిగినవాడు; అయినప్పటికిని **"అయ్యో! నేను ఎంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?"** అని విలపించినాడు. దానికి గల కారణము తన శరీర అవయవములలో ఉన్న పాపనియమమే అని దైవ ప్రత్యక్షత ద్వారా గ్రహించినాడు.

2. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** "క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మ నియమము ద్వారా" మానవుని అంతరంగములో దాగియున్న భయంకరమైన పాప నియమము నుండి విడుదల చేసి దైవ స్వభావములో పాలిభాగస్తులనుగా చేయుచున్నది. దేవునికి మానవునికి గల అడ్డుగోడలను నిర్మూలము చేసి సమ్మైక్యతను కలుగజేయుచున్నది. మానవుని దైవస్వరూపములో పోలివానిని చేయుచున్నది.

3. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో నిజమయిన ఆనంద, సమాధానములను కలుగజేసి, సమాజములో దీవెనకరమైన జీవన విధానాన్ని ఉత్పత్తి చేయుచున్నది.

4. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంధకారమయమైన అజ్ఞానములో నుండి విడిపించి వెలుగు మయమైన జ్ఞానోదయములోనికి నడిపించుచున్నది.

5. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని మూర్ఖత్వములో నుండి విడుదల చేయుచున్నది.


బిషప్.ఎం.ఎ.పాల్

6. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవుని అంతరంగములో పశ్చాత్తాపాన్ని కలుగజేసి దైవచిత్తానుసారమైన దు:ఖము ద్వారా రక్షణార్థమైన మారు మనస్సు పుట్టించి, సన్మార్గమునకు నడిపించుచున్నది.

7. **దేవుని గూర్చిన అనుభవ జానమే** సర్వమానవ సమైక్యతను గూర్చిన అనుభవ జ్ఞానములోనికి నడిపించే ఏకైక మార్గము.

8. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** అస్థిరమైన లోకములో జీవిస్తున్న మానవునికి సమృద్ధి జీవముతో కూడిన స్థిరమైన జీవనశైలి అనుగ్రహించుచున్నది.

9. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పాపము ద్వారా వచ్చు బానిసత్వములో నుండి విడుదల చేసి నిజమైన ఆత్మీయ స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించుచున్నది.

10. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** పతనమయిన స్థితిలోనుండి విడిపించి దైవ సమానమైన పరిపూర్ణతలోనికి ఎదిగించుచున్నది.

11. **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మానవత్వపు 'నిత్య విలువలను' గ్రహింపచేయగల సామర్థ్యమును కలుగజేయును.

12. దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం వలన దైవశక్తి విడుదలై పాపపంకిలమైన మానవునికి విజయవంతమైన, ఫలభరితమైన, శాశ్వతమైన, పరసంబంధమైన జీవన విధానమును అనుగ్రహించును.

దేవుని మహిమ నిమిత్తమై తాను నిర్మించబడియున్నాననే అవగాహన కలిగినప్పుడు మానవుడు ఈ సమాజానికి ఎంతో క్షేమాభివృద్ధిని కలుగజేయగలడు. మానవత్వపు విలువలను గ్రహింపజేసి దైవత్వములోనికి నడిపించగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** మాత్రమే కలుగజేయగలదు.

**"దేవుని (దైవత్వము) సర్వ సంపూర్ణత క్రీస్తులో ప్రత్యక్షపరచబడినది"** అని మన భారతదేశ ప్రథమ అధ్యక్షులైన డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చెప్పిరి.

సర్వమానవ పాప పరిహారము నిమిత్తము యేసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి, మరణించి, పునరుత్థానుడై లేచి జీవించుచున్నాడు. ఆయన మాత్రమే మానవునికి దైవత్వాన్ని అనుగ్రహించినాడు. ఒక వ్యక్తి దైవత్వాన్ని గుర్తించగలిగినట్లయితే దేవునికి మానవునికి గల అతి శ్రేష్టమైన సంబంధాలను గుర్తించి శాంతి సమాధానము కలిగి జీవించగలడు. పాపము మానవుని దేవునితో గల సహవాసము నుండి వేరు చేయుచున్నది. అయితే దైవజ్ఞానము మానవునికి – మానవునికి, దేవునికి – మానవునికి గల సంబంధాన్ని స్థిరపరచుచున్నది. కులతత్వాన్ని, మతతత్వాన్ని, ప్రాంతీయ తత్వాన్ని, జాతి విబేధాలను ఛేదించి శాంతి సమాధానాలు అనుగ్రహించి ఏకైక కుటుంబముగా దేవుని కుటుంబముతో పాలిభాగస్తులనుగా చేయగల సామర్థ్యము **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానములోనే** యిమిడియున్నది. "ఘనతనొందియుండియు బుద్ధిహీనులైనవారు నశించిన జంతువులను పోలియున్నారు". బుద్ధిహీనత మానవత్వాన్ని దైవత్వములోనికి అడుగిడనీయకుండ ఆటంకపరచుచున్నది మనము గ్రహించుచున్నాము.

మానవునితో సహవాసము అతిభయంకరమైన క్రూర మృగముల మీద ఎంతో ప్రభావం చూపగలిగితే; ఇక **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం** ద్వారా కలుగు దైవసహవాసము మానవ సమాజాన్ని ఇంకెంతగా ప్రభావితము చేయగలదో గమనించండి.

**"దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండ నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను." 2 కొరింథి 4:4**

అయితే **"మనము చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మనలను పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశ"**మై యున్నాము. మనము దేవుని సంతానమే; దేవుడే మన తండ్రి. సమస్త మానవాళి ఒకే కుటుంబము; మనమందరము సహోదరులము అని గ్రహింపజేయగల ఏకైక మార్గమే **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం.**

ప్రకృతి సంబంధమైన జ్ఞానము యిహలోక సంబంధమైనదియు, దయ్యముల జ్ఞానమునై యున్నది. ఈ జ్ఞానము మానవునికి అంధత్వము కలుగజేయుచున్నది. ఇది సత్యమును గ్రహింపనియ్యదు సరికదా! సత్యమును ఎదిరింపజేయుచు నిత్యమరణానికి నడిపించుచున్నది. అయితే దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం యధార్థమైనదై చీకటిలో నుండి, అసత్యములో నుండి, మరణములో నుండి మానవులను విడిపించి వెలుగు మయమైన, సత్యమయమైన, జీవమయమైన సర్వసత్యములోనికి నడిపించుచున్నది. మన పూర్వీకుల హృదయాక్రందన ఇదియే అని గ్రంథములు తెలియజేయుచున్నవి.

అనాది కాలము నుండి మానవుడు దేవుని కొరకు వెతుకులాడుచునే ఉన్నాడు. అయితే **రక్తము చిందిస్తేనే కాని పాపక్షమాపణ పొందలేము** అను నిర్ధారణకు వచ్చి పాపపరిహారార్థమై బలులు అర్పిస్తూ ఉన్నాడు. వేలకొలది జంతువుల బలులచే చిందింపబడిన రక్తము ద్వారా మానవజాతికి విమోచన నేటికీ కలుగలేదు. పక్షులయొక్కయు, జంతువులయొక్కయు రక్తము పాపక్షమాపణ కలుగజేయలేదు. **"అయితే దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"** యోహాను 3:16

కార్ల్‌మార్క్స్ ఒక విశిష్టమైన సంగతి చెప్పాడు. "Christianity, especially in the Protestant form is an ideal religion to remake the characters destroyed by sin." క్రైస్తవ్యం (ప్రత్యేకంగా ప్రోటెస్టంటు క్రైస్తవ్యం) పాపం చేత చెడిపోయిన మనిషి యొక్క ప్రవర్తనను సరిచేయగలిగిన ఆచరణబద్ధమైన మతం.

మానవుడు దేవునికి విరోధముగా పాపము చేయుచూ దైవత్వాన్ని ప్రత్యక్ష పరచలేక దానికి భిన్నముగా రాక్షసత్వాన్ని ప్రత్యక్షపరుస్తున్నాడు. దేవుడు తన దైవత్వాన్ని లోంకమునకు ప్రత్యక్షపరుచుటకు, పతనమయిన మానవత్వాన్ని తిరిగి పునరుద్ధరించుటకు, ఆక్షేపించుటకు అవకాశములేని విధముగా ఈ లోకములో ప్రత్యక్షమయ్యాడు. దైవభక్తిని గూర్చిన మర్మమేదనగా – **దేవుడే సశరీరుడుగా ప్రత్యక్షుడాయెను, ఆత్మ విషయమై నీతిపరుడని తీర్పునొందెను, రక్షకుడని జనముల మధ్య ప్రకటింపబడెను; లోకమునందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

నేటి దినాలలో మతము పేరిట మారణహోమం సృష్టించే మత ఛాందస్సులు అనేకమంది ప్రపంచ వ్యాప్తంగా భయానకమైన పరిస్థితులను కలుగజేస్తున్నారు. ఒక విధముగా మతము మానవునికి – మానవునికి మధ్య బలమైన గోడలను నిర్మించి, విషపూరితమైన ద్వేషాన్ని రగిలించుచున్నది. దైవత్వపు అనుభూతిని పొందలేక, మానవత్వపు విలువలును మరచి, సాటిమానవుని సహోదరునిగా గుర్తించలేక శత్రుభావనతో జీవించే వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసి మార్చగల గొప్ప శక్తి **దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం**లోనే ఉద్భవించే (అగాపే) ప్రేమ, మతము, మానవాతీతమైన దైవిక త్యాగపూరిత ప్రేమ, మతము, మానవ జ్ఞానము సమాజానికి ఇట్టి ప్రేమను అందించుటలో పూర్తిగా విఫలమైనది.

**యేసుక్రీస్తు** సిలువలో ప్రత్యక్షపరచిన త్యాగపూరితమైన ప్రేమద్వారా నేటికీ కోట్లాది హృదయాలను జయించి, మానవ జీవితాలకు నిజమైన శాంతి సమాధానాలను అనుగ్రహించుచున్నాడు. యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా స్వీకరించే ప్రతివ్యక్తి జీవితంలో ఈ దేవుని ప్రేమ ప్రత్యక్షపరచబడుచున్నది.

నేటి దినాలలో కోట్లాది మంది ప్రజల హృదయాలలో నుండి పెల్లుబికివచ్చే కొన్ని ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవే :

1) అదృశ్యుడైన దేవుడు ఎవరు?

జ) సశరీరుడుగా ప్రత్యక్షమైన యేసుక్రీస్తే.

2) దేవుని నివాసస్థలము ఎక్కడ?

జ) పరిశుద్ధపరచబడిన మానవ అంతరంగం.


3) మానవుడు దేవుని దృష్టిలో నీతిమంతుడుగా జీవించగడా?

జ) యేసుక్రీస్తు మరణం, ఆయన చిందించిన రక్తం, మానవుని పాపమునుండి మరియు పాప ఫలితము నుండి విడుదల చేసి నీతిమంతునిగా చేయుచున్నది.

4) మానవుడు మరణించిన తరువాత జీవించగలడా?

జ) మానవ చరిత్రలో ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు ఎవ్వరూ లేరు. కారణం మరణం అందరిపై ప్రభుత్వం చేస్తుంది. **యేసుక్రీస్తు పునరుత్థానమే** దీనికి జవాబు.

యేసుక్రీస్తు నిన్న నేడు ఏకరీతిగా ఉన్నవాడు. మరణపుముల్లును విరిచినవాడు; సమాధిని ఖాళీ చేసినవాడు; మానవునికి మోక్షరాజ్యం (స్వర్గం) ప్రసాదించగలిగినవాడు. ఆయన సర్వశక్తుడు, సకలము చేయగలవాడు. ఆయనలో జీవించువారు మరణముపై పూర్తి అధికారము పొందుతారు.




స్నేహితులారా! 'నేను' అనే 'అహం' దేవునికి – మానవునికి, మానవునికి – మానవునికి మధ్యగల సత్సంబంధాలను క్షీణింపజేస్తుంది. కావున 'అహం' విషయంలో జాగ్రత్తపడదాం. ప్రియమైన సోదర సోదరీమణులారా! రండి, త్వరపడండి.

1) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని దుష్టత్వమును రూపుమాపుదాం.

2) దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం ద్వారా మన సమాజంలోని సకల పరిస్థితులలో మార్పును తీసుకొద్దాం.

3) ఈ సత్యాన్ని మన సమాజానికి చూపిద్దాం, నేర్పిద్దాం, అందరికి తెలియజేద్దాం. ఈ సత్యం మాత్రమే సకల బంధకాలలో నుండి ప్రజలను విడుదల చేస్తుంది.

Let us build a better society so that our future generations may live in peace & Harmony.

మన భావితరాలు సంపూర్ణ ఆనందముతోను, నిత్యము సుఖముతోను శాంతి సమాధానాలతో నివసించులాగున దైవికసమాజాన్ని నిర్మించుటలో సర్వశక్తిగల దేవుడు, సత్య స్వరూపియగు దేవుడు ఈ పత్రికను చదివి, ప్రతిస్పందించు వారికి మరియు మనకందరికి దేవుని గూర్చిన అనుభవ జ్ఞానం కలుగజేయాలని నా ఆకాంక్ష, నా ప్రార్థన.

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి


మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో రెండు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని

2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని

3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి – బిషప్ ఎం.ఎ.పాల్

5
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 జులై 2015




# విదేశాలు వెళ్లేది అడుక్కోడానికా? వేసవి విడిదికా? దేవుని సేవ జరిగించుటకా?




మనలో అనేకులు సేవంటూ బయల్దేరుతున్నారు. వీరు చేసేది సేవా? అంటే కాదనే చెప్పగలం. తన కుమారుడైన యేసుక్రీస్తు లోకం కోసం చేసిన కార్యాలను తండ్రియైన దేవుడు ప్రకటించమన్నారు. ఆ ప్రకటనను నమ్మినవారే గాక పరీక్షించి నమ్మినవారు కూడా ఆయనయందు విశ్వాస ముంచుతారు. ఆ విశ్వాసమే వారికి రక్షణ ఇస్తుందన్నది బైబిలు ద్వారా లోకానికి దేవుడిస్తున్న భరోసా. అది నమ్ముట, నమ్మకపోవుటన్నది వారి వారి ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. అందు బలవంతమేమి లేదు. దాన్ని నమ్మి క్రైస్తవులమైన మనలో అనేకులు విదేశీయులపై ఆధారపడి వారిచ్చే డబ్బులతో ఇక్కడ సేవలంటూ అనేక విధాలుగా ప్రవర్తిస్తున్నారు. వారిచ్చే డబ్బులతో అనాథలను, విధవరాండ్రను, వృద్ధులను, రోగులను, విద్యార్థులను ఆదుకొంటామంటుంటారు. అందుకు అవసరమయ్యే ప్రభుత్వ అనుమతులు పొందుతారు. అయితే ఇక్కడే ఓ తిరకాసుంది! అదేదనగా విదేశీయులను అడుక్కొని ఇక్కడ సేవ చేయాలని దేవుడు ఎక్కడా చెప్పలేదు. అసలు సేవచేయాలన్నవారు ఇతరుల సొమ్ముతో సేవ చేయుట ఎంత వరకు సమంజసం? ఆలోచించాలి. అనేకరకాల హోమ్‌ల పేరట అట్టివారు అడుక్కొంటున్నది వారి విలాసాల కొరకేనన్నది సుస్పష్టం. అది వారి జీవితాలు, వాటి యందు అగుపర్చే దర్పాలు చూస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. వారు అనుభవిస్తున్న ఇప్పటి విలాసవంత జీవితం వారి పాతబ్రతుకులో చేసిన వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల వల్ల అసాధ్యం. ఈ విషయాన్ని విదేశాల్లో అడుక్కొనే వారి జీవితాలు లోకానికి చెప్పకనే చెబుతాయి. విదేశీయులు క్రీస్తు పరిచర్యచేస్తారన్న నమ్మకంతో వారి కష్టార్జితాన్ని ఎంతో ఇష్టంగా వీరికి ఇస్తారు. వీరు దాన్ని దోచేస్తూ ఇదివరకెప్పుడు తమ బ్రతుకుల్లో లేని, చూడని విలాసవంత వస్తువాహనాదులు, ఎకరాలకు ఎకరాలు భూములు కొంటూ 'తమకిష్టమైనపేర్లు' వాటికి పెట్టుట దేవుని మోసగించుట కాదా? దేవుని ఎవరూ మోసగించలేరన్నది వీరు ఎరిగినా పెడచెవిన పెడుతూ శాపగ్రస్తులవుతున్నారు. ఆ శాపమే వారిలోను, వారి కుటుంబస్థుల్లోను స్పష్టంగా కనబడుతుంటుంది. తద్వారా వారు తమ కుటుంబసాక్ష్యలు పోగొట్టు కుంటున్నారు. బ్రతుకులను చిధ్రం చేసుకుంటున్నారు. 'కోటీశ్వరులు' అనిపించు కోగలుగుతున్నారే గాని 'తోటి వారికి సహకారులు' అనిపించు కోలేకపోతున్నారు. విదేశాలనుంచి సొమ్ములొస్తున్నా వీరు ఎవరికి సహకరించరు బ్రదర్ అంటున్న అనేకమంది కాపర్లు, విశ్వాసులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. అదేదనగా 'ఇతరులను అడుకున్నవాడు మరొకరికి సహకరించలేడు'. ఎందుకంటే వాటిని మరలా పొందాలంటే అడుక్కోవాలికదా! అందువల్లే ఏ అడుకున్నవాడూ ఇతరులకు సహాయం చేయడు. అదే కష్టించి సంపాదించినవారు అనూహ్యంగా ఇతరులకు సహాయసహకారాలందిస్తారు. ఎందుకంటే వారు సహకరించి ఇచ్చింది మరలా కష్టించి సంపాదించుకోగలరు కాబట్టి. సేవంటూ విదేశీయుల్ని, స్వదేశీయుల్ని అడుక్కొనే వారిని నమ్మకండి... మీ దరి జేరనీయకండి, వారు మిమ్మల్ని చూపి, ఇంతమంది మా వెనుకున్నారని చెబుతూ విదేశీ స్వదేశీయుల దగ్గర దండుకొంటారు. అందుకోసం వీరు ఎండాకాలంలో మాత్రమే విదేశాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఇక్కడ ఎండలెక్కువ గదా! విదేశీసొమ్ములు బీదలకు సహకరించేందుకు, తద్వారా క్రీస్తుప్రేమను లోకానికి కన్పరచేందుకు వినియోగించాలనే వారు ఇస్తారు. అది మరచి విలాసాలకు, హోదాలను వెలగబెట్టేందుకు వాడేవారిని ఏమనాలో మీరే చెప్పండి అని నేనంటే, కొందరు సహోదరులు వారిని క్రీస్తు ద్రోహులు అంటున్నారు. అందువల్లే ముష్టితో సంపాదించిన డబ్బువారికెంతున్నా వారున్న ప్రాంతంలో వారికి విలువే ఉండదు. "విలువే లేని వాడు సిలువ వేయబడిన యేసుని" ఏం ప్రకటించగలడు? ఒకవేళ ప్రకటించినా నమ్మేదెవరు? అంటున్నారు. ఇది అందరూ ఆలోచించాల్సిందే.

# ...సాతాను విత్తిన గురుగులు!

## 1) త్రిత్వము 2) త్రియేక దేవుడు 3) ఏడేండ్ల శ్రమలు 4) యేసురక్తమే జయము; ఎ) సిలువ రక్తమే జయము బి) ప్రభువైన యేసు నామమునకు సంపూర్ణ విజయం కలుగును గాక. 5) మధ్యాకాశం 6) రెండవ రాకడ 7) జన్మపాపము

పైన మీరు చదివిన మాటలన్ని బైబిల్లో లేనివి. ఉన్నట్లే అన్పిస్తాయి. అందుక్కారణం.. వాటిని దేవునికి ఆపాధిస్తూ మునుపటి తరం బోధకులలా బోధించేసారుమరి! దేవుని గురించి బైబిల్లో వ్రాయబడని ఏమాటా మనం పలుకరాదు. సంపూర్ణ వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు. ఈలోపున మీ స్పందన రాసి విశాఖ కార్యాలయానికి పంపగలరు. **(అడ్రస్సు 1 మరియు 3వ పేజీల్లోగలదు.)** **- వాక్యాసక్తిపరుల కోరికపై బ్రదర్ వైకెయార్**

# బ్రదర్ × డాక్టర్.... మీకేది ఇష్టం?

క్రైస్తవుల్లో అనేకులు డాక్టర్లుగా చలామణి అయిపోతున్నారు. డాక్టర్లంటే మెడికల్‌కు సంబంధించిన వారనుకునేరు! వీరంతా డాక్టరేట్ పట్టాపుచ్చుకున్న వారట! ప్రతీ బోధకుడూ/బోధకురాలూ తమ పేర్లకు ముందర డా. అని రాయించుకుంటున్నారు. అందులో కొందరు బైబిలుకు సంబంధించిన వేవో వ్రాసి డాక్టర్లైతే, మరి కొందరివి సేవాపరంగా ఇచ్చే గౌరవ డాక్టరేట్లట! వీటిని, మరికొన్ని పనికిమాలిన సర్టిఫికేట్లు ఇచ్చేందుకు బోగస్ కాలేజీలు వీధికొకటి వెలిసాయి. ఈ కాలేజీల వారికి కావల్సింది కేవలం ధనం మాత్రమే. అదిచ్చిన వారందరికి రెవరెండ్లు, బిషప్‌లు, డాక్టరేట్లు ఇచ్చేస్తుంటారు. అడిగితే మా సర్టిఫికేటు ఫలానా దానికి ఉపయోగపడుతుంది.. దానికెంతో విలువుందని చెప్పట్లేదు కదా బ్రదర్ అంటుంటారు. ఇటువంటి ధౌర్భాగ్యపు బైబిలు కాలేజీల వల్ల ఆత్మజ్ఞానం, అక్షరజ్ఞానం లేనివారు సహితం పై బిరుదులు పొందేస్తున్నారు. అవన్నీ సేవకు ఎందుకూ కొరగావని అనేక ప్రాంతాల్లో కాలేజీలు నడిపేవారే చెబుతున్నా గ్రహించరు. సేవకు బిరుదులు అక్కర్లేదు. తమ పేరుకు ముందు 'డాక్టర్' అని కనబడుట వల్ల అనేకులు లోకాతిశయం, అల్పసంతోషం పొందగలుగుతున్నారేమో గాని శాశ్వత సంతోషం బైబిల్లో దేవుని మనస్సు ఎరిగిన వారెవరూ పొందలేరు. క్రైస్తవేతరుల్లో ఇదో చర్చకు అనేక చోట్ల దారితీస్తుంది. చాలా ప్రాంతాల్లో... 'బ్రదర్ మీ క్రైస్తవుల్లో అందరూ డాక్టర్లేనా? డాక్టరేట్ పొందుట అంత సులువా?' అంటూ ఇతరులు ప్రశ్నిస్తుంటారు. అవును మరి, ఓ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాలన్నా, గౌరవ డాక్టరేట్ పొందాలన్నా ఎంత కష్టతరమో వారికి తెలుసు. కాబట్టే వారలా ప్రశ్నిస్తున్నారు. ఇది మనలోనూ కొందరికి తెలుసు. యూనివర్సిటీల ద్వారా డాక్టరేట్లు వీళ్లకు, ధనాపేక్ష గల వీరి సేవకు వచ్చుట అసంభవం. అందువల్ల కాలేజీ ఏదైతేనేం మనకు డాక్టరేట్ ఇస్తుంది కదా! తీసేసుకుందామన్న ధోరణే క్రైస్తవ్యంలో ప్రబలుట కడుశోచనీయం..హేయం! మన పేరుకు ముందర 'బ్రదర్' అని ఉండుటే ఎంతో ఆశీర్వాదకరం. ఇది బైబిలు చెప్పిన 'సత్యం'. బ్రదర్ అంటే మనం యేసుక్రీస్తు ప్రభువుకు తమ్ముళ్లం, చెల్లెళ్లం అని అర్థం. దాన్ని త్రోసిరాజని లోకాన్ని అనుసరిస్తూ పరలోక ఉద్దేశ్యాన్ని తృణీకరించుట లోకాతిశయం. ఇట్టి అతిశయం తర్వాతి దినాల్లో అంతకంతకూ అట్టివారిని సేవలో దిగజార్చి లోకంలో కృంగదీస్తుంది. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే అట్టి 'డాక్టర్లు' చెడి'పోయారు'. మీరా కోవలో ఉన్నారేమో సరిచూచుకోండి. ఉంటే సరిచేసుకోండి.

లోకాన్ని క్రైస్తవులు అనుసరించరాదన్నది దేవుని మాట. లోకమే క్రైస్తవులను గౌరవించి, వారి మార్గాన్ని అనుసరించాలన్నది దేవుడు మనకు బైబిలు ద్వారా నిరంతరం చూపుచున్న బాట. పేరుకు ముందర 'డాక్టరేట్లు' తదితర 'బిరుదులకై' వెంపర్లాడతారో లేక యేసుక్రీస్తు వలే లోకానికి ఉపయోగపడుతూ మంచి సేవకునిగా గుర్తించబడతారోనన్నది అట్టివారే ఆలోచించుకోవాలి. దేవునికి లోబడాలి. లేకుంటే బైబిలన్నట్లు నాశనపాత్రులై'పోతారు'. జాగ్రత్త సుమా!.




● **యేసు కథ** ● **దావీదు కథ** ● **తప్పిపోయిన కుమారుని కథ** ● **బైబిల్ కథలు**

ఇవి మచ్చుకు కొన్నిమాత్రమే. ఇవి కథలా? కథల్లా చెప్పేవారందరూ బుద్ధిహీనులు. బైబిల్లో గల యథార్థాలను, చరిత్రను, వాటిని నిరూపించుటకు తగు ఆధారాలను దేవుడు లోకాన ఉంచారు. ఆ దేవున్నే బోధిస్తున్నామంటున్న అనేకులు బైబిల్లో వ్రాయబడిన వాటిని కథలుగా చెప్పుట అన్యాయం. కథల్లా చెప్పుటేగాక పుస్తకముద్రణలు కూడా చేయుట ఘోరాతిఘోరం. ఇవే కాకుండా వారికి తోచిన కథలను, బైబిల్లో గల యథార్థాలను కలిపి బోధిస్తూ విశ్వాసులను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. విశ్వాసులను వాక్యంలో బలపర్చుటకు బదులు కల్పనాకథలను చెప్పుటకు మొగ్గుచూపుతున్నారని, కలిపిచెరిపెడు అనేకులవలే ఉండొద్దన్న దేవుని వాక్యాన్ని పెడచెవినపెడుతూ అతిక్రమిస్తున్నారని క్రైస్తవపండితుల వాదన.. ఆవేదన. యేసుక్రీస్తు తన బోధల్లో ఉపమానాలు చెప్పారు కదా అందుకే మేమూ చెప్తున్నామని వితండవాదానికి దిగుతూ తప్పించుకొనుటకు సంకోచించరు. ఇటువంటివారికి యేసుక్రీస్తు చెప్పినవి ఉపమానాలని, కథలు కావని తెలియదా? తెలిసినా 'లైట్'గా తీసుకుంటున్నారా? ఒకవేళ 'లైట్'గా తీసుకుంటే వారి 'లైట్' (దీపం) ఎక్కువకాలం వెలగదని తెలుసుకోవాలి. యేసుక్రీస్తు చెప్పిన ఉపమానాలన్నీ యథార్థాలు. కల్పిత కథలు చెప్పుటకు పబ్బంగడుపుకొనే ఎందరో నేటి బోధకులవంటివారు కారు. ఆయన నిత్యజీవానికి మనల్ని చేర్చే నిజాలను చెప్పిన ఒకే ఒక బోధకులని ఎరగండి. ఆయన బోధలకు నాడు అనేకులు మారారు. మారుతూనే ఉన్నారు. యేసుక్రీస్తు చేసిన బోధలకు కల్పిత కథలను జోడించి చెప్పుట హేయం. అట్టివారు మారుట దేవునికిష్టం. మారకపోతే వారికే నష్టం.

**-బ్రదర్ వై.ఎల్. రవిరాజు**



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను**
**పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!**
**అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

**❑ దేవుని ఉద్దేశం వాక్యరూపాన ఒకలా ఉంటే, అనేకులు అందుకు విరుద్ధంగా దాని భావాన్ని మరోకలా చెబుతున్నారు.**
**❑ అందు గొప్పవారుగా పిలువబడే బోధకులు ఉన్నారు. ❑ దైవోద్దేశాలు అర్థంగావాలంటే బైబిల్లోగల అందుకు సంబంధించిన వాటన్నిటిని ఒక చోటికి తెచ్చి చదివి గ్రహించాలి.**

అందుకు వాక్యం పట్ల ఆసక్తి ఉండాలి. దేవాసక్తే మనల్ని సక్రమ మార్గాన నడుపుతుంది. నిర్భయ జీవితాన్నిస్తుంది. దేవునికి మంచి సాక్షులుగా, ఆధ్యాత్మికతగల కుటుంబంగా లోకానికి మనల్ని కనబరుస్తుంది. ఈ లోక యాత్రానంతరం మనల్ని దేవుని చెంతకు చేరుస్తుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**పాఠకులకు ఓ విన్నపం!**

'క్రైస్తవనాడు'లో తొలిపేజీ మొదట్లోనే మన ప్రభువైన యేసుక్రీస్తుని బైబిలునుబట్టి అనేక నామములతో వర్ణించుట మీరెరుగుదురు. రాష్ట్ర చరిత్రలో అలా వర్ణించే పేపరు ఇంకేదీ లేదన్నది నిజం. ఆ వర్ణనలో బైబిలు, లోకంలో జరిగిన జరుగుతున్న వాటిని ఉపమానాలుగా చెబుతామేగాని ఇతరుల గ్రంథాల జోలికి మాత్రం వెళ్లుటలేదు. అలా వెళ్లి సరిపోల్చుట వాక్యవ్యతిరేకం. అందుకే వెళ్లం. అలాగే లోక వార్తలు పక్షపాతం లేకుండా పాఠకులకు చేరవేస్తున్నాం. ఇంకా ఎడిటోరియల్ మరియు మా కుటుంబీకులు వ్రాసినవన్నీ లేఖనానుకూలంగా ఉంటూ బైబిల్‌ను మరింత సుళువుగా నేర్చుకొనేందుకు ఉపకరిస్తాయన్నది నేనిస్తున్న భరోసా. మీకే ప్రశ్న లేక సందేహమొచ్చినా తప్పక ఉత్తరం వ్రాయండి. అందువల్ల అందరికీ తెలిసేట్లు ఆయా విషయాలపై మరింత వివరణలిస్తాం. దైవ వాక్య సారాంశం అంతకు ముందు మీరు విన్నది తప్పని ఎరిగిన తర్వాత దాన్ని విడిచేందుకు సంకోచించకండి. 'సత్యము' తెలిసిన తర్వాత అబద్ధాన్ని వీడుట శ్రేయస్కరం. మీరు ఎరిగిన సత్యాన్ని మరనేకులకు చేరవేయాలని కోరుతున్నా. తద్వారా క్రీస్తు వాక్య పరిమళాలు వెదజల్లుటలో మనమంతా పాలివారమవుతాం. 'క్రైస్తవనాడు'కు అలా సహకరించండి చాలు! అదే మీరు మాకిచ్చిన కానుక. 'క్రైస్తవనాడు' కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ఇది మా ఆశ. ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవున్ని కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'. మీరిచ్చే 'కానుక'ను బహిరంగంగా అనగా తీసుకున్న వారికేగాక, వారి ప్రక్కనున్న వారికీ తెలిసేట్లు ఇవ్వండి. గుప్పిటమూసి ఇచ్చే అలవాటు క్రైస్తవుల్లో చాలామందికి ఉంది. అలా ఇచ్చుట తప్పు. అది 'కానుక' అవదు. అది 'ధర్మము'. ధర్మము చేయునప్పుడు రహస్యంగా చేయాలని ప్రభువుచెప్పారు. కానుకకు ధర్మానికి చాలా వ్యత్యాసముంది. 'క్రైస్తవనాడు' ఈ విషయం తొలినాళ్లనుంచే ప్రచురించింది. ఎందరో దాన్ని బట్టి మారారు. కానుకను బహిరంగంగా ఇవ్వడం నేర్చుకున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'. వాక్యంలో ఉన్నదున్నట్లు చేస్తే చాలు. జీవితాలు మారతాయి. మనమార్పుకు అవసరమైనవన్నీ రాయించారు దేవుడు. ఆయన ఏదీ మరువలేదు. మరచిపోతే దేవుడెట్లవగలరు. అందువల్ల దేవుడు రాయించినదే మనకు ప్రామాణికం.

-ఎడిటర్

| లో కో క్తు లు |
|---|
| ※ ఎప్పుడూ ఎదుటివారిని మోసం చేయాలని చూడకు, ముందు నీవే మోసపోగలవు. -స్వామీ వివేకానంద |
| ※ పుస్తకాలు మాత్రమే చదివితే చాలదు. వాటితోపాటు మనుష్యుల్ని కూడా చదవడం నేర్చుకో. అన్నిటి కంటే ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో. -క్వార్లెన్ |
| ※ నిన్నెవరూ ప్రేమించకుండా ఉన్నట్లయితే అది తప్పకుండా నీ తప్పే అని తెలుసుకో. -డా.డ్రిడ్జ్ |
| ※ 'ప్రేమ' యుద్ధం వంటిది. మొదలుపెట్టడం చాలా సులభం. కాని ముగించడం చాలా కష్టం. -టాల్‌స్టాయ్ |
| ※ తన ఆశలకూ శక్తి సామర్థ్యాలకూ మధ్య ఉన్న అగాధాన్ని అర్థం చేసుకున్నవాడు సుఖపడతాడు. |
| ※ విజయాలు సాధించే వ్యక్తిగా కాదు, విలువలు తెలిసిన వ్యక్తిగా పేరు తెచ్చుకోవడం ముఖ్యం - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ |
| ※ ఆలోచనకు కార్యరూపం ఇవ్వటం ప్రధానం. లేకుంటే ఆలోచన ఆలోచనలాగే మిగిలిపోతుంది. - గౌతమబుద్ధుడు. |
| ※ చెమటోడ్చి సాధించిన ఫలితం ముందు సర్వసౌఖ్యాలూ దిగదుడుపే. |

## సంచలనం!

ఆర్టికల్స్ !

చదవండి! అనేకులతో పంచుకోండి!!
మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో
గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్

# బైబిలు చదివి గ్రహించుటకు సులువైన మార్గం...!

ప్రభువునందు ప్రియులకు, నేడు సంఘాలలో అనేకులు బైబిలు ప్రాశస్త్యాన్ని గ్రహించినవారుగా కనబడుతున్నారు. మునుపటి రోజుల కంటే నేటి దినాల్లో యువత నుండి ముదుసలి వరకును బైబిలును అవగాహన చేసుకొనుటకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆ ఒరవడిలో వారికి అనేక సందేహాలు కలుగుట సహజం. మేము అనేక ప్రాంతాలలో చేసిన సర్వేల వల్ల ఈ విషయం గ్రహించాం. అయితే ఎవరిని అడగాలి. జవాబెలా పొందాలి అన్నది తెలియక మిన్నకుండిపోతున్నవారును అక్కడక్కడ కనబడ్తుంటారు. కొందరికైతే ప్రశ్నించి పరిపూర్ణంగా తెలుసుకోవాలనే ఆసక్తి వున్ననూ అడుగుట నామోషిగా భావిస్తుండొచ్చు. ఒకవేళ అడిగినా తగిన సమాధానం ఇచ్చువారెవరు? ఇవన్నీ ఆలోచించి మీ క్రైస్తవనాడు ఈ శీర్షికను ప్రవేశపెట్టింది. ఆసక్తిగల వారందరు మీకున్న ప్రతి సందేహం వ్రాసి తగు వివరణ పొందండి. బైబిలును మనం ఎంత ఎరుగుటకు ఇష్టపడితే లోకంలో అంత ఉన్నతులముగా తీర్చిదిద్దబడు తామన్నది గ్రహించాలి. వాక్యమే దేవుడని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది. వాక్యమైన దేవుని ఎరుగుటకు మీ ప్రశ్నలు సంధించండి. మీతో పాటు మేమును దేవుని మరెక్కువ ఎరుగుటకు సంపూర్ణంగా బైబిలును పరిశోధిస్తాం ! ఎందరో పండితులను కలిసి మీ సందేహాలను తీర్చు టకు మా వంతు ప్రయత్నం చేస్తూ సహకారమందిస్తాం . ఇదొక గొప్ప అవకాశంగా భావించండి. రండి ! మనందరం ఏకమై బైబిలు ఔన్నత్యాన్ని లోకానికి చాటుదాం. మా పరిచర్యలో అనేక ప్రాంతాల్లో పర్యటించునపుడు ఎందరో ఆసక్తి కలిగి అడిగిన సందేహాలు ఎన్నో వాటికి తగు సమాధానాలు మీరు చదివే ముందు బైబిలుపై అవగాహన కోసం సులువుగా గ్రహించుటకు కొంత వివరణ మీ కోసం... బైబిలుపై సందేహాలు ఎందుకొస్తాయి.? ఎందుకంటే దేవుని దివ్య జ్ఞాన గ్రంథమైన బైబిలు, లోకులు సామాన్యంగా వ్రాసిన నవలల్లా, గ్రంథాల్లా, కావ్యాల్లా, పద్యాల్లా ఉండదు. లోకజ్ఞానంతో వ్రాసినవేవైనా మొదలు నుండి చివరి వరకూ ఒక క్రమ పద్ధతిలా మొదలై ముగుస్తుంటాయి. అందువల్ల ఆయా గ్రంథాలు సులువుగా అర్ధమవుతాయి. బైబిలుదొక ప్రత్యేకశైలి. దేవుడు తన ఉద్దేశ్యాన్ని బైబిలునందు ఎక్కడా ఒకే చోట చెప్పలేదు. ఒక క్రమంలో మొదలుపెట్టి ముగించలేదు. అలా ముగిస్తే బైబిలు సులువుగా అందరికి అర్థమయ్యేది. బైబిలు అలా కాకుండుట వల్లే లోకంలో బైబిలుపై జరిగనన్ని తర్జనభర్జనలు మరే గ్రంథంపై జరగలేదని పండితులు చెప్తుంటారు. ప్రతి గ్రంథానికి లేక పుస్తకానికి ముందుమాట ఉండి గ్రంథ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ సులువుగా ఎలా అర్థం చేసుకోవాలో నేర్పుతుంది. రచయిత ఉద్దేశ్యాన్ని ముందుమాటలో గ్రహించుట వల్ల ఆయా గ్రంథాలు చదువరులందరికి సులభంగా అర్థమవు తుంటాయి. బైబిలును ఎలా చదవాలి? ఎలా గ్రహించాలి? తెలుసుకుందాం! బైబిలు దేవుని జ్ఞానమని క్రైస్తవులమైన మనం సంపూర్ణంగా విశ్వసిస్తాం. కాబట్టి బైబిలును ఎలా చదివి గ్రహించాలో దేవుడే చెప్పాలి. దేవుడు తన ఉద్దేశ్యాన్ని, మనుష్యుల యెడల తనకున్న ప్రేమ, ఆలోచనలు తెలియజేయుటకు బైబిలిచ్చాడని మనం నమ్ముతున్నాం. అందువల్ల దేవుడు తన మనస్సును బైబిలు ద్వారా మనం ఎలా చదివి గ్రహించాలో తెలిపారు.

**కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును.** ★

పై వాక్యాన్ని బైబిలుకు దేవుని ముందుమాటగా మనం భావించవచ్చు ! పై లేఖనాన్ని బట్టి దేవుడు తన ఉద్దేశ్యం అది దేనికి సంబంధించినదైనా ఒకే చోట చెప్పలేదని గ్రహించాలి. కొంత ఒక చోట మరికొంత ఇంకొకచోట వ్రాయించాడని గ్రహించాలి. విశ్వాసం గూర్చియైనా, ఉపవాసం గూర్చియైనా రక్షణ గూర్చియైనా వ్రాయించిన వాక్యము ఒకచోట ఉండ దు. అనేక చోట్ల బైబిలునందు ఉంటాయి. అవన్నియు ఏరి కూర్చి ఒక క్రమంలో పెట్టి చదివి గ్రహించినవారికే బైబిల్లో గల దేవుని మనస్సు అర్థమవుతుంది. అంతేగాని ఏదో ఒక లైను లేక వచనం పట్టుకుని అదే నిజమనుకొని బోధించు వారెవరైనా ఎదుటివారు సంధించు ప్రశ్నలకు తడబడుట ఖాయం. తగు వివరణ ఇవ్వలేరు.

ఉదాహరణగా ఒక సందేహాన్ని చూద్దాం.

(మిగతా 8లో)

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్
సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ
మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి
మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008
ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ప్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999

# కోపము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



**హృదయములోనుండి** జీవధారలు బయలుదేరుతాయి కాబట్టి హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. హృదయములో దాగియుండి నీ జీవితమును పతనము చేసే మరియొక పాపము 'కోపము'. కోపపడుడి గాని పాపము చేయకుడి. కొన్ని మంచి కార్యముల కొరకు కోపగించినా వెంటనే కోపము తొలగించుకోవాలి. నీవు ఎప్పుడూ కోపగిస్తుంటే నీలోనున్న పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడి నిన్ను విడిచిపోతాడు. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు గనుక నీ హృదయములో కోపముంటే తొలగించుకోవాలి. కోపము నీలో ఉంటే పాపమునకు దారి తీస్తుంది. చేయకూడని కార్యములు చేయడానికి అపవాది నిన్ను ప్రేరేపిస్తాడు. కోపగించినా వెంటనే క్షమించాలి, ప్రేమించాలి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.

**"కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;"**

- ఎఫెసీ 4:26,27

**'కోపము'** ద్వారా కుటుంబములో సంబంధ బాంధవ్యములు దెబ్బతింటాయి. కుటుంబములో మనస్పర్ధలు, గొడవలు మొదలై కుటుంబములు విచ్ఛిన్నమవుతాయి. కోపము నీ ఆలోచనశక్తిని నశింపజేస్తుంది. తలిదండ్రులు విచక్షణ లేకుండా పిల్లలను కోపగించడము వలన వారు ఇల్లు వదిలిపోతున్నారు. ఉద్యోగ స్థలములో యజమానుడు కోపగించాడని యౌవనబిడ్డలు క్షణికావేశంలో ఉద్యోగము వదిలిపెడతారు; పస్తులు పడియుంటారు. ఒకవేళ నీ యజమానుడు కోపగించినా సహించి క్షమాపణ అడగాలి. నీ కోపము వలన నష్టపోయేది నీవే. నీవు కాకుంటే నీ స్థానములో వేరొక వ్యక్తి నియమింపబడతారు.

**"ఏలువాడు నీ మీద కోపపడినయెడల నీ ఉద్యోగమునుండి నీవు తొలగిపోకుము; ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును."**

- ప్రసంగి 10:4

కొందరు కోపము, ఆవేశము ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇతరులను హత్య చేస్తారు. అందుకే కోపము మానాలి. **"తన కోపమే తనకు శత్రువు, తన శాంతమే తనకు రక్ష"** అని పెద్దలంటుంటారు. అందులో ఎంతో సత్యముంది. పాపములన్నిటిలో కోపమే ప్రధాన పాపమని అన్యులు నమ్ముతారు. పరిశుద్ధ గ్రంథములో కీర్తనకారుడైన దావీదు - **"కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము, వ్యసనపడకుము అది కీడుకే కారణము."** (కీర్తన 37:8) అంటాడు. 'Anger is temporary madness' అని ఇంగ్లీష్ భాషలో లోకోక్తి ఉంది. కొందరు కోపము వచ్చినప్పుడు పిచ్చిగా ప్రవర్తిస్తారు. అరచి కేకలు పెడతారు. ఇల్లంతా గందర గోళము చేస్తారు. సామాన్లు విసిరి కొడతారు. పిల్లలను చితకబాదుతారు. కొన్ని గృహాలలో భర్త భార్యను కొడతాడు; కొందరు భార్యలు భర్తను కొడతారు. ఇలాంటి గృహాలలో దైవసన్నిధి ఎలాగుంటుంది? మీరు అపవాదికి చోటివ్వకూడదు. ఒకరు కోపగిస్తే ఇంకొకరు మౌనంగా సహించి కోపము అణచుకోవాలి. అప్పుడు గొడవ అణిగిపోతుంది. కుటుంబములో శాంతి సమాధానము నెలకొని యుండాలంటే కోపము వదిలిపెట్టాలి. నీవు ప్రార్థన చేస్తే - **"సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును."** - రోమా 16:20

**"సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకడు క్షమించుడి."** - ఎఫెసీ 4:31,32

దేహము దేవుని ఆలయము, పరిశుద్ధాత్మకు నిలయమైయుంది. నీవు ఎప్పుడూ కోపముతో వ్యసనముతో ఉంటే నీలో ఉన్న పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. అందుకే కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వమును విసర్జించి ఒకరియెడల ఒకరు దయగలిగి దేవుడు మనలను క్షమించినట్లు మనము ఒకరినొకరు క్షమించాలి. నీ హృదయములో జాలి, కరుణ, దయ నింపుకోవాలి. కోపమును తొలగించుకోవాలి. నీలో కోపము నిలిచియుంటే ఆత్మాభిషేకము పోగొట్టుకుంటావు. సిలువలో వ్రేలాడుతున్న యేసుక్రీస్తును జ్ఞాపకము చేసుకో. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. తిరుగుబాటు చేసిన వారికై విజ్ఞాపన చేశాడు.

**'కోపము'** నీ దేహమునకు కీడు చేస్తుంది. కోపము వలన సుఖంగా నిద్రపోలేవు. అందువలన నీ శరీరము అలసట, హైపర్ టెన్షన్, గుండెజబ్బులు, అల్సర్, స్టమక్ డిజార్డర్స్ లాంటి వ్యాధులకు నిలయమవుతుంది. పరిశుద్ధాత్మము నిలయముగా ఉండాల్సిన దేహము రోగాల బారిన పడుతుంది. కోపము వలన నీవు తీసుకున్న ఆహారము జీర్ణమవదని, ప్రేగులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని వైద్యులు అంటున్నారు. కోపము ద్వారా చర్మ సంబంధిత వ్యాధులు, ఎముకలకు సంబంధించిన వ్యాధులు కూడ వస్తాయని వైద్యశాస్త్రము తెలియజేస్తుంది. కాబట్టి కోపము తొలగించుకోవాలి. కోపము వచ్చినప్పుడు ఒకటి నుండి వంద వరకు అంకెలు లెక్కించుమని కొందరు సలహా ఇస్తారు. నన్నడిగితే కోపము నీలో ప్రవేశించకుండ దేవుని వెయ్యి నామములు ధ్యానిస్తుంటే నీ హృదయము ప్రేమతో, స్తుతులతో నింపబడుతుంది.

కోపము వలన నీ ముఖము వికారమవుతుంది. పండ్లు కొరుకుతూ అరుస్తూ దయ్యములాగా మారిపోతావు. యేసు రక్తములో కడుగబడిన నీవు దేవుని ముఖకాంతి కలిగి యుండాలి; అందుకే వెంట వెంటనే క్షమించే స్వభావము కలిగియుండాలి.

**"కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా, యెహోవా కయీనుతో - నీకు కోపమేల? ముఖము చిన్న బుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును."** - ఆదికాం. 4:5-7

యెహోవా దేవుడు హేబేలు అర్పణను లక్ష్యపెట్టినందున, అతని సహోదరుడైన కయీను కోపముతో హేబేలును చంపివేస్తాడు. కోపము హత్యకు దారితీసింది. కయీను శాపగ్రస్తుడై పోయాడు. కోపము నీ హృదయములో ప్రవేశించకుండ నీ హృదయమును దేవుని వాక్యముతో నింపుకోవాలి. కోపము హత్యకు కారణమయింది.

**"కోపిష్ఠుడు కలహము రేపును ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును."** - సామెత 29:22

మనస్సులో దేవునికి చోటివ్వకుంటే చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు అప్పగిస్తాడు. అందుకే నీ హృదయంలో కోపముంటే తొలగించుకోవాలి.

**"మృదువైన మాటలు క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును."** - సామెత 15:1

మృదువైన మాటలు కోపమును చల్లార్చుతాయి. కాబట్టి మన మాటలు మృదువుగా ఉండాలి. ఇతరులను నొప్పించే రీతిగా ఉండకూడదు. ముఖ్యముగా స్త్రీలు ప్రేమగా, మృదువుగా మాట్లాడితే ఆ గృహాలలో ఎంత నెమ్మది ఉంటుంది! కొందరు ఎదుటివారితో చాలా దురుసుగా సమాధానమిస్తారు. కోపము చిన్నగా రగులుకొని ఇల్లంతటిని తగులబెడుతుంది. అసమాధానము, దు:ఖము, పాపము, శాపమునకు దారితీస్తుంది. అందుకే విశ్వాసికి కోపము తగదు. అందరితో సమాధానముగా ఉండాలి. సమాధానము వెదకి దానిని వెంటాడాలి. శక్యమైతే సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండాలి. మేలు చేత కీడును జయించాలి. నీ శత్రువు నీ యింటికి వచ్చినా ప్రేమతో ఆహ్వానించాలి. భోజనము పెట్టాలి.

**"నీ పగవాడు ఆకలిగొనినయెడల వానికి భోజనము పెట్టుము దప్పిగొనినయెడల వానికి దాహమిమ్ము అట్లు చేయుటచేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు యెహోవా అందుకు నీకు ప్రతిఫలమిచ్చును."** - సామెత. 25:21,22

పగతీర్చుట దేవుని పని. యుద్ధము యెహోవాది. దేవుడు నీ పక్షమున కార్యములు సఫలము చేయాలంటే నీ కోపము అణచుకొని అందరిని ప్రేమించాలి, క్షమించాలి. అప్పుడే నీ జీవితములో దైవకార్యములు చూస్తావు.

కొన్ని సంవత్సరాల క్రిందట దాదాపు 70 సంవత్సరాల వృద్ధుడు నా దగ్గరకు వచ్చి అమ్మా, మా ఇల్లు దర్శించి, ప్రార్థన చేయుమని అడిగాడు. వారి పిల్లలందరికి వివాహములయి ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. పెద్ద ఇంట్లో భర్త, భార్య మాత్రమే ఉంటారు. కాని వేరు వేరుగా ఉంటారు. 30 సంవత్సరాల నుండి ఆ భార్య అతనితో మాట్లాడము మానేసింది. వృద్ధాప్యములో ఎవరికి వారు ఒంటరిగా గడుపుతున్నారు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. డఫెన్స్‌లో ఉద్యోగము చేసేటప్పుడు ఆ వ్యక్తి ఏదో చిన్న పాపము చేశాడని ఆమె మాట్లాడటము మానివేసింది. ఆ భార్య ఎంత కఠినత్మురాలంటే భర్తకు గుండె నొప్పి వచ్చి గట్టిగా అరుస్తుంటే కూడా రాలేదు. ఆ వ్యక్తి చనిపోయాడు. ఎంత క్రూరమైన స్వభావము. భార్యాభర్తలంటే ఏకశరీరము. ఒకరు తప్పుచేస్తే వేరొకరు క్షమించాలి. పరిశుద్ధాత్మతో నింపబడితే నీకు కీడు చేసిన వారిని కూడా క్షమించి ప్రేమిస్తావు. దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనము ఇతరులను క్షమించాలి. ప్రేమ దోషములను కప్పుతుంది. భర్త కోపగించినా ప్రేమించు, పరిచర్యచేయి, ఆహారము వడ్డించు, నీలోని ప్రేమకు ఆయన కోపము మంచులా కరిగిపోతుంది. దేవుని దీవెనలు అట్టి కుటుంబముల మీద ఉంటాయి. జ్ఞానము కలిగిన స్త్రీగా ప్రార్థనతో, సహనముతో, ప్రేమతో దేవుని వాక్యము మీద నీ గృహము కట్టుకోవాలి.

యేసు ప్రభువు మందిరములో క్రయ విక్రయములు జరుగుట చూసి వారి బల్లలను పీఠములను పడద్రోసి నా మందిరము సమస్త జనులకు ప్రార్థనా మందిరము, మీరెందుకు దొంగల గుహగా చేశారని వారిని గద్దించాడు. మంచి కార్యము కొరకు ప్రభువు కోపగించాడు. దేవుని కోపము నిమిషమాత్రమే గాని ఆయన దయ ఆయుష్కాలమంత ఉంటుంది. మందిరము పాడు చేస్తున్నారని కోపగించాడు గాని వెంటనే దయతో కనికరముతో నింపబడి కుంటివారిని గ్రుడ్డివారిని స్వస్థపరచాడు.

**"యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చు వారి బల్లలను గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసి - నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను. గ్రుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకురాగా ఆయన వారిని స్వస్థపరచెను."**

- మత్తయి 21:12-14

దేవుని సేవకులు, నిన్ను నడిపించే కాపరిగా నిన్ను గద్దిస్తే వారిపై అలగడము, మందిరమునకు రాకుండా వారికి వ్యతిరేకముగా మాట్లాడము నీకు దీవెనకరము కాదు. నిన్ను సరియైన మార్గములో నడుపుటకు వారిని ఆత్మాభిషేకముతో నింపి నీకు కాపరిగా నియమించినందుకు దేవుని స్తుతించాలి. నిన్ను గద్దించి బుద్ధిచెప్పి సరిచేసే వారు లేకుంటే పట్టాలు తప్పి ప్రమాదములో పడిపోతావు. అందుకే దావీదు భక్తుడు నీతిమంతుడు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము; అట్టి అభిషేకమును నేను త్రోసివేయను అంటున్నాడు. హృదయములోనుండి కోపము తొలగించుకొని సాధువైనట్టి మృదువైన స్వభావముతో నిండియుండాలి.

**"ఎట్లనగా వారు అతని ఆత్మమీద తిరుగుబాటుచేయగా అతడు తన పెదవులతో కానిమాట పలికెను."** -కీర్తన 106:33

ఇశ్రాయేలు ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు వారిని నడిపించే నాయకుడైన మోషే సహనము కోల్పోయి కోపముతో ద్రోహులారా, అని కానిమాట పలికాడు. మోషే గొప్ప దైవజనుడు; దేవుని చేత ఎన్నుకొనబడిన వ్యక్తి; లక్షలాది ఇశ్రాయేలు ప్రజలను నడిపిస్తున్నాడు. దేవుడు అతనితో ముఖాముఖిగా మాట్లాడుతాడు. భూజనులందరిలో సాత్వికుడు. అయినా క్షణికావేశముతో ప్రజలను ద్రోహులారా అని అనరాని మాట పలికి కనాను రాజ్యము చూడలేకపోయాడు. బండ నుండి నీళ్లు ఇవ్వగలిగింది దేవుడు. మోషే దేవుడు చెప్పినట్లు చేస్తే బండలో నుండి నీళ్లు దేవుడిస్తాడు గాని

**"ద్రోహులారా వినుడి; మేము ఈ బండలో నుండి మీకొరకు నీళ్లు రప్పించవలెనా? అనెను."**

- సంఖ్యాకాం. 20:10

మహాకోపిష్ఠి, జగడగొండి, మూర్ఖుడు, మూర్ఖురాలు అని అనిపించుకోకుండ పరిశుద్ధులు, ఆత్మపూర్ణులు దేవునియందు భయభక్తులు కలిగినవారు అనే సాక్ష్యము ఎంత బాగుంటుంది. అందుకే

**"దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము."** - కీర్తన 139:23,24

అని ప్రార్థించాలి. వాక్యమనే అద్దములో నిన్ను నీవు పరీక్షించుకొని నీ హృదయములో పాపముంటే తొలగించుకొని పరివర్తన చెంది పరిశుద్ధ జీవితము జీవించాలి.

**ప్రార్థన :** ప్రభువా, నా హృదయములో నుండి కోపము తొలగించి దీర్ఘశాంతము దయచేయి. పట్టణము పట్టుకొను పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతుడు శ్రేష్ఠుడని నీ వాక్యము బోధిస్తుంది. కాబట్టి ఓర్పు, సహనము, శాంతి నాకు దయచేయండి. క్రీస్తు సారూప్యము లోనికి నన్ను మార్చుమని యేసు నామములో అడుగుతున్నాను తండ్రీ! ఆమేన్!

## లోకోక్తులు :

❖ తలుపుతీస్తే పంజరంలో చిలుక ఎగిరిపోతుంది. తొమ్మిది తలుపులు తీసి ఉన్న శరీరంలో చిలుక ఏ క్షణంలోనైనా ఎగిరిపోవచ్చని జ్ఞానంతో మనిషి ప్రవర్తించాలి.

❖ ఆదర్శం నిలుపుకోలేని మనిషి అభివృద్ధి సాధించలేరు.

❖ తప్ప చేశారని ప్రతి ఒక్కరినీ ద్వేషిస్తూపోతే తుదకు ప్రేమించడానికి ఎవరూ మిగలరు.

❖ పరమాత్మ గాలిపటంలా దూరంగా ఉన్నా, భక్తి అనే దారం మన చేతిలో ఉంటే గాలిపటంలా ఆయన మన స్వాధీనంలో ఉన్నట్లే.

❖మానవ హక్కులకు గౌరవం లభించినప్పుడు మాత్రమే మహిళాసాధికారత సాధ్యమౌతుంది
- మనాజ్ అఫ్ఖమీ, ఇరాన్ మహిళా ఉద్యమనేత.

❖ ఏకాగ్రత మనిషి ఆలోచనలకి శక్తి నందించి, స్పష్టమైన కల్పనని చిగురింప జేస్తుంది.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | అలసిన ఆత్మలకు విశ్రాంతి

'నేను చచ్చిపోతే తప్ప నాకు విశ్రాంతి లేదు. జీవితంతో పోరాడి పోరాడి అలసిపోయాను, శ్రమల్లో పెరిగాను. నిరుపేదగా పుట్టి ఆ బాధలు భరించలేక ఆ అవమానాలు సహించలేక పేదరికాన్ని దూషించాను. అష్టకష్టాలు పడి ధనం సంపాదించాను. ఇప్పుడు నన్ను అందరూ అభిమానిస్తున్నారు, సన్మానిస్తున్నారు. సాంఘికస్థాయి పెరిగింది. పెద్దపెద్ద భవనాలు, వ్యాపారాలు, ఖరీదైన కార్లు, నౌకర్లు చాకర్లు, అయినా ఎక్కడో ఏదో డెక్కు పట్టింది. మానసిక విశ్రాంతి లేదు. పెద్ద బరువు మోస్తున్నట్లు బాధ. ఆనాడు పేదరికంలోనూ, ఈనాడు సిరిసంపదల్లోనూ మనసుకు మాత్రం శాంతిలేదు.'

ఇలా ఆక్రోశించేవారికి ఒక శుభవార్త. మీకు ఇహలోకంలోనే మనశ్శాంతి కావాలంటే యేసుక్రీస్తు ఇచ్చిన ఈ హామీని నమ్మండి. బరువు మోస్తూ అలసిపోయిన వాళ్ళంతా నా దగ్గరకు రండి. నేను మీకు విశ్రాంతి కలిగిస్తాను. నేనిచ్చిన కాడిని మోసి నా దగ్గర నేర్చుకోండి. నేను సాత్వికుడను. నేను దీనుడను. నేనిచ్చిన కాడిని మోయడం సులభం. నేనిచ్చే భారం తేలికగా ఉంటుంది. కనుక మీ ఆత్మలకు విశ్రాంతి కలుగుతుంది.

ఇలాంటి హామీలు ఎన్నో ఉన్న పుస్తకం మా దగ్గర ఉంది. 564 పేజీలు. అందులో యేసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధనలు, ఆయనను వెంబడించిన వారి వ్యాఖ్యలు, విమర్శించినవారి ధోరణులు అన్నీ ఉంటాయి. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం. మీ ఉత్తరంలో ఈ పత్రిక పేరు కూడా వ్రాయాలి.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## బిషప్ డా. జె. ప్రభుదాస్ గారు
## ఇకపై అందుబాటులో ఉండే ఇతర జిల్లాలు..!



శ్రీకాకుళంలో - మొదటి సోమవారం
విశాఖలో - మొదటి మంగళవారం
విజయవాడలో - మొదటి శుక్రవారం

సికింద్రాబాద్‌లో ప్రతీ గురువారం ఎప్పటివలె అందుబాటులో ఉంటారు !

Serve by Love — Upgrade by learning

**INA THEOLOGICAL OPEN UNIVERSITY**
AUTONOMOUS
*Studies & Research*

**ఐయన్‌ఏ థియొలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ**

*సికింద్రాబాద్ నందు INA యూనివర్సిటీ తరపున BD క్లాసులు జరుగుచున్నవి.*

**మీరే ప్రాంతం వారైనా నెలకి 'ఒకరోజు' క్లాసులకు హాజరైతే చాలును!**

**28** నెలల తర్వాత 'ప్రభుత్వ గుర్తింపు పొందిన' INA ఓపెన్ థియొలజికల్ యూనివర్సిటీ నుండి 'సర్టిఫికెట్' ఇవ్వబడుతుంది.

**మీరు దైవసేవలో ఉన్నయెడల మీ సంఘాల్లో 'వివాహములు' చేయుటకు 'చట్టపరమైన' 'EPISCOPALIAN' ఆర్డినైజ్డ్ మినిస్టర్‌గా అధికారం కల్పించబడును.**

**అవసరత కల్గిన వారు వెంటనే సంప్రదించగలరు సెల్: 900039371**

సికింద్రాబాద్ ఆఫీస్‌లో ప్రతి గురువారం :
8-3-101, 2nd బజార్, రైల్వేస్టేషన్ రోడ్,
సికిద్రాబాద్ - 500003.

మిగతా రోజుల్లో... తెనాలిలో :
10-93-6/1, అమరావతి ఫ్లాట్స్,
చెంచుపేట్, తెనాలి-2, గుంటూరు జిల్లా.

# బైబిలు చదివి గ్రహించుటకు సులువైన మార్గం...!

(6వ, పేజీ తరువాయి)

మానవులు ఏమి చేస్తే రక్షింపబడతారు ? దీనికి బైబిలు ఏమి చెప్తుంది.? :

పై సందేహానికి బైబిలు సమాధానం ఏమిటో , ఎన్ని చోట్లుందో చదివి ఒక క్రమంలో పేర్చి అర్ధం చేసుకుందాం.

**భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి.** ★ (1)

**అంతము వరకు సహించనవాడెవడో వాడే రక్షింపబడును.**★ (2)

**నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును** ★ (3)

**నీవును, నీ యింటివారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు నీతో చెప్పునని....**★ (4)

ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురని చెప్పి...★(5)

**యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని , దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింప బడుదువు** ★ (6)

ప్రభువు నామమును బట్టి ప్రార్ధన **చేయువాడెవడో వాడు రక్షింపబడును.** ★ (7)

**కృపచేత మీరు రక్షింపబడి యున్నారు.**★ (8)

పై లేఖనాలు ఆసాంతం చదివారని తలస్తాను. మనం రక్షింపబడుటను గూర్చిన లేఖనాలు యెషయా గ్రంథ ం నుండి ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక వరకూ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట దేవుడు వ్రాయించినట్లు స్పష్టంగా గ్రహించవచ్చు. పై లేఖనాలు ఒక వరుసక్రమంలో లేవని చూస్తే తెలుస్తుంది. మన రక్షణను గూర్చి దేవుని మనస్సు ఏం చెబుతుందో పై లేఖనాలను బట్టి తెలుసుకోవాలి. అదెలాగో లేఖనాలను వరసక్రమంలో పేర్చి గ్రహించుకుందాం. మొదటగా మనుష్యులు రక్షింపబడాలంటే వానికంటే ఉన్నతుడైన వానికోసం వెదకాలి. వాని చెంతకు చేరాలి. దేవుడే ఉన్నతుడని ఆస్తికుల అభిప్రాయం. అందును బట్టి ముందుగా దేవుడున్నాడని ఆయనే మనల్ని రక్షింపసమర్ధుడని ఆయనవైపు చూడమని మొదటివాక్యం చెబుతుంది.

మనం రక్షింపబడాలంటే ముందుగా మనపై దేవుని కృప ఉండాలి. ఆ కృపను దేవుడే మన యెడల ఉచితంగా అనుగ్రహిస్తున్నాడని మరొక లేఖనం సాక్ష్యమిస్తుంది. అందువల్ల కృషిచేతనే రక్షింపబడ్డామన్న లేఖనం రెండవదానిగా చదాలి. మనము మన ఇంటివారును రక్షింపబడాలంటే మాటలు వినాలనిచెప్పే లేఖనం మూడవదానిగా చదవాలి. ఏ మాటలు వినాలని సందేహమొస్తే బైబిలే ఇంకొకచోట ఇలా సమాధానం ఇస్తుంది.

**వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.** ★

కాబట్టి ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అపుడు నీవును నీయింటి వారును రక్షింపబడుదురనే లేఖనం నాలుగవ దానిగా చదవాలి. విశ్వాసముంచిన వారు యేసుని ప్రభువని నోటితో ఒప్పుకొని దేవుడు ఆయనను అదిసంభూతునిగా మృతులలో నుండి లేపెనని హృదయాలలో విశ్వసించమన్న లేఖనాన్ని ఐదవదానిగా చదవాలి. ఒప్పుకున్నవారు నమ్మినట్లే కాబట్టి బాప్తిస్మం పొంది రక్షింపబడాలని లేఖనం చెప్తుంది. దీన్ని ఆరవదానిగా చదవాలి. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్ధన చేయాలనే లేఖనాన్ని ఏడవదానిగా చదవాలి. అలా ప్రార్ధన చేయువారు అంతమువరకు ప్రభువు కొరకు ఎటువంటి పరిస్థితులనైనా సహించాలి. అపుడే రక్షింపబడతామని చెప్పే లేఖనం చివరగా చదవాలి. అప్పుడే రక్షింపబడుటకు సంబంధించిన వివరణలో గల దేవుని మనస్సు కొంత మనం అర్ధం చేసుకొన్నట్లు .

రక్షణను గూర్చి వరుసక్రమంలో పేర్చి చదివి గ్రహించుకుందాం.

**1. దేవుని వైపు చూడాలి. 2. రక్షణ దేవుని ఉచిత కృప మాత్రమే 3. యేసుక్రీస్తుని గూర్చి వినాలి. 4. .యేసునందు విశ్వాసముంచాలి. 5. యేసుని ప్రభువని నోటితో ఒప్పుకోవాలి. 6. బాప్తిస్మం పొందాలి. 7. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్ధనచేయాలి. 8. అంతము వరకు సహించాలి.** అపుడే రక్షింప బడతాము.

రక్షణను గురించి దేవుడు తన జ్ఞానాన్ని లేఖన రూపంలో ముందు వెనుకా కొంతకొంతగా వ్రాయించినట్లు గ్రహించారని నమ్ముతున్నాం. దేవుడు ఒక రక్షణ గురించి మాత్రమే కాదు. అన్నింటిని గురించి అలాగుననే తన గ్రంథంలో వ్రాయించారు. అవి ఏరి కూర్చుకొని ఒక వరుస క్రమంలో పెట్టుకొని చదివి గ్రహించువారే దేవుని ఉద్దేశ్యాలను ఎరిగినవారుగా ఘనపరచ బడతారు. దేవుడు మనకొరకు చేసిన ఉపదేశములను గురించి బైబిలునందు వ్రాయించిన లేఖనం ఒకసారి చదవండి.

**యెహోవా తన నీతిని బట్టి సంతోషము గలవాడై ఉపదేశక్రమమొకటి ఘనపరిచి గొప్ప చేసెను.** ★

పై లేఖనం చదివారుగా. ఆయన నీతిని బట్టి మాత్రమే ఆయన సంతోషిస్తారు. కనుక తన ఉప దేశములకు ఒక క్రమం ఆయనే ఏర్పరచు కొన్నారని గ్రహించాలి. ఆయన గ్రంథాన్ని ఆయనకిష్టమైనట్లు గానే మనం చదివి గ్రహించాలి. మన ఇష్ట ప్రకారం చదువుటకు, బోధించుటకు అది మన జ్ఞానం కాదు. దేవుని జ్ఞానం జాగ్రత్త సుమా !

ఆయన కిష్టులమై ఘనపరచబడదాం. బైబిలును మరింత అవగాహన చేసుకుందాం. బైబిలులో గల దైవ ఉద్దేశ్యాలను గ్రహించుటకు బైబిలునందే వెతుకుతూ తెలుసుకోవాలి. 'ప్రతిదానికి సంపూర్ణ వివరణ బైబిలునందు గలదు'. వెతుకుడి దొరకును అన్న ప్రభువు మాటను బట్టి వెతుకుదాం ! దొరుకుతుంది. మనల్ని గొప్ప చేస్తుంది. ఘన పరుస్తుంది. నిత్యజీవానికి వారసుల్ని చేస్తుంది. మరెందుకాలస్యం రండి ! మీకున్న సందేహాలను తీర్చుకొండి. అనేకులకు మేలుకరంగా ఉండునట్లు మీ సందేహాలను వ్రాయండి.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, China Gadili, Visakhapatnam - 40.